నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 12 మార్చి 2025 | పేజీలు 11

## తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి అభయం



8లో



- గ్రామాల్లో అనధికార వేలం
- బెల్టుపై కొరవడిన పర్యవేక్షణ
- అమలుకాని సర్కార్ ఆదేశాలు
- మద్యం నూతనపాలసీ మార్గదర్శకాలకు తూట్లు
- ఎక్కడికక్కడే గొలుసు దుకాణాలు
- ఉపాధిలా మారిన అక్రమ మద్యం వ్యాపారం

# ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్

- మద్యం సిండికేట్ ఇష్టారాజ్యం
- ఉమ్మడి తిరుపతి జిల్లాలో విరివిగా డోర్ డెలివరీలు
- మందు బాబులపై బాదుడే బాదుడు
- స్వయంగా యజమానులే బెల్ట్ షాపుల నిర్వహణ
- అంతా అబ్కారీ అధికారుల కనుసన్నల్లోనే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బెల్టుషాపులు నిర్వహించినా.. మద్యం ధరలు ఎంఆర్పీ కన్నా ధర పెంచి అమ్మిన ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని ప్రభుత్వం పదేపదే ఎక్సైజ్, ఎన్ఫోర్స్మెంట్, పోలీసు యంత్రాంగాన్ని ఆదేశాలు ఇస్తోంది. ప్రతి షాప్ వద్ద నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి, నిత్యం పర్యవేక్షించాలని, మద్యం ఉల్లంఘనలకు పాల్పడే షాపులకు మొదటిసారి రూ.5లక్షల జరిమానా విధించాలని, రెండోసారి పట్టుబడితే లైసెన్సు రద్దుచేయాలని ప్రభుత్వం విస్పష్టంగా ఉత్తర్వులు జారీ చేసింది. మద్యం నూతన పాలసీలో ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొంది. తిరుపతి ఉమ్మడి జిల్లాలో మాత్రం ఏ ఒక్కటీ అమలు కావడం లేదు. మరో వైపు ఎక్కడి కక్కడే గొలుసు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. బెల్టుషాపులనిర్వహణ ఉపాధిలా మారిపోయింది. అధికారులు చేపట్టే మొక్కుబడి దాడులు ఎలాంటి ఫలితాన్నీ ఇవ్వడం లేదు.

ఇదిలా ఉంటే ఇప్పటివరకు బెల్టుషాపులకు ఎమ్మార్పీకి మద్యం సరఫరా చేసే షాపుల యజమానులు క్వార్టర్ సీసాపై రూ.10లు అదనపు ధరకు అమ్ముతున్నారు. ఇదేంటని అడిగితే, రిస్కుతో కూడుకున్నందున తప్పడంలేదని చెప్పుకొస్తున్నారు. నచ్చితే కొనండి లేదంటే పొమ్మనడంతో లాభాల రుచిమరిగిన బెల్టు నిర్వాహకులు ఆ భారాన్ని మందుబాబులపై మోపుతున్నారు. బెల్టుషాపుల్లో ఇప్పటి వరకు అదనపు ధర చెల్లిస్తున్న మద్యం ప్రియులు. గత్యంతరం లేక ఈ భారాన్ని కూడా మోయక తప్పడం లేదు. ఇలా మద్యం షాపుల యజమానులు. బెల్టు నిర్వాహకులు

మిగతా 8లో

# మారని స్క్రాప్ మాఫియా తీరు

- నేటికీ గుట్టు చప్పుడు కాకుండా ఇతర రాష్ట్రాలకు స్క్రాప్
- గోరంత దుకాణం ద్వారా కొండంత స్క్రాప్ రవాణా
- లాలూ గార్డెన్ స్థావరంగా కొనసాగుతున్న అక్రమ రవాణా
- బెంగళూరు లోను చిత్తూరు మాఫియా



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం నుండి ఇతర రాష్ట్రాలకు దొంగ బిల్లులతో స్క్రాపును రవాణా చేస్తున్న స్క్రాప్ మాఫియాల తీరు ఏమాత్రం మారలేదు. నేటి దినపత్రిక సూర్య ఈ స్క్రాప్ మాఫియాలపై వరుస కథనాలు ప్రచురించడంతో సంబంధిత వాణిజ్య పనులశాఖ ఉన్నతాధికారులు దాడులు నిర్వహించి గట్టి చర్యలు చేపట్టిన ఈ స్క్రాప్ మాఫియా లోని కొంతమంది వైసిపి నాయకులు ఏ మాత్రం భయపడక వారి తీరులో ఎలాంటి మార్పు రాకపోగా గుట్టుచప్పుడు కాకుండా నేటికీ దొంగ బిల్లులతో జిల్లా కేంద్రం నుండి బినామీ లోడ్లను ఇతర రాష్ట్రాలకు దర్జాగా తరలిస్తున్నారు. బడా స్క్రాప్ కొనుగోలు దుకాణాలను అధికారులు పసిగట్టగలరని భావించి అంతగా పేరు లేని ప్రాంతాలలో గోరంత దుకాణం ఏర్పాటు చేసుకుని తద్వారా కొండంత స్క్రాప్‌ను రహస్యంగా తరలిస్తున్నట్లు తెలిసింది. వాణిజ్య పనుల శాఖ అధికారులు ఈ స్క్రాప్ మాఫియా పై డేగ కళ్ళతో పరివేక్షణ కొనసాగిస్తున్న ఈ స్క్రాప్ మాఫియాకు సంబంధించి ఓ వైసీపీ మైనారిటీ మాఫియా డాన్ నగరంలోని డీఐ రోడ్డు సమీపంలో గల లాలూ గార్డెన్ ప్రాంతంలో ఓ చిన్న దుకాణాన్ని ఏర్పాటు చేసుకొని తద్వారా జిల్లా కేంద్ర పరిసర ప్రాంతాల్లో చిన్న చితకా స్క్రాప్ డీలర్ల నుండి స్క్రాప్‌ను కొనుగోలు చేసి నిబంధనల మేరకు ప్రభుత్వానికి

మిగతా 2లో

# అందుబాటులో 1,37,686 మెట్రిక్ టన్నుల ఇసుక

- ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు.. తప్పకుండా చర్యలు ఉంటాయి
- ఇసుక రీచ్ నందు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటలవరకు మాత్రమే ఇసుక రవాణా
- జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజలకు అందుబాటులోకి పారదర్శకంగా, ఉచితంగా ఇసుక అందేలా, ప్రభుత్వం ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం ఆశించకుండా పలు చర్యలు చేపట్టిందని, ఈ నెల 15 లోపు జిల్లాలో మూడు డీసిల్టేషన్ పాయింట్ల నుండి సుమారు 1,37,686 మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ యార్డు పాయింట్స్ పారదర్శకంగా, ఉచితంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనాతో కలిసి సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం ఆశించకుండా ప్రజలకు అందుబాటులోకి పారదర్శకంగా ఇసుక అందేలా పలు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ ఉచిత ఇసుక విధానంలో తిరుపతి పట్టణ ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండుట కొరకు 3ఇసుక స్టాక్ పాయింట్స్ఏర్పాటు చేసి ఇసుక సరఫరా చేస్తున్నామన్నారు. ఈ స్టాక్ పాయింట్లకు పక్క జిల్లా




మిగతా 2లో

## ప్రజలు మెచ్చిన లీడర్.. డాక్టర్ దార అంకయ్య



**ఓజిలి, మేజర్‌న్యూస్:** చూడటానికి సామాన్యుడిగా కనిపిస్తారు. కానీ విద్యావంతుడు. చుట్టూ ఉన్న ప్రజలందరినీ తనవాళ్లుగా భావిస్తాడు. ఎవరికి ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇస్తాడు. కోపంఅనేది చాలాఅరుదు. ఎప్పుడు నవ్వుతూ, ఓర్పుగా ప్రజల్లో ఒకడిగా కలిసి మెలిసి జీవిస్తాడు. అదేంటంటే అదే నాకు ఇష్టం అంటారు. అందు కేనేమో కురుగోండ గ్రామ ప్రజలమనసులో అభిమానాన్ని చాటుకుంటున్నారు డాక్టర్ దార అంకయ్య. ఆయన జనం మెచ్చిన నేతగా జనం సంక్షేమం కోసం నిత్యం పరితపిస్తుంటారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా తమను నమ్ముకున్న వాళ్ల కోసం శ్రమిస్తుంటారు. ప్రజల కష్టసుఖాల్లో

మిగతా 2లో

## సిద్దేశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధికి 20 కోట్లు మంజూరు చేయాలని సీఎంకి పులివర్తి నాని వినతి

8లో



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 (బుధవారం)
సెహరి : 5.07 (గురువారం)

## ప్రజలు మెచ్చిన లీడర్.. డాక్టర్ దార అంకయ్య

(మొదటిపేజీ తరువాయి)

పాలుపంచుకునే సేవాగుణం , ప్రజలకు కష్టం వస్తే అక్కున చేర్చుకునే వ్యక్తి అందరివాడుగా, అజాత శత్రువుగా ఓజిలి మండలం కురుగొండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నేత డాక్టర్ దార అంకయ్య రాజకీయాల్లోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు డాక్టర్ దార అంకయ్య.నమ్మిన సిద్ధాంతం కోసం తెగించి కొట్లాడే నైజం.. నమ్ముకున్న వాళ్ల కోసం రాజకీయంగా ఒడిదొడుకులు ఎదురైనా కలబడి నిలడ్డారు. కళ్ళ ముందు ఎన్నో అవకాశాలు కనిపిస్తున్నా, తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని దానితోనే ప్రయాణం సాగిస్తున్నారు. తేదేపా అధినేత చంద్రబాబు నాయుడు, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం నాయకత్వంలో గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ కొండంత అండగా నిలుస్తున్నారు. ప్రజలపై స్వారీ చేయడానికి రాజకీయాలు కాదని, సేవ చేయడానికేనన్న సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మారు. కూటమి విజయం చిరకాల స్వప్నం నెర వేరిందని, సీఎం నారా చంద్రబాబు నాయుడు మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అండ, జనం ఆశీస్సులతో పార్టీ కోసం ఎన్ని కష్టాలైనా ఎదుర్కొని పార్టీ కోసమే పనిచేయడం సంతోషంగా ఉందని ధీమాతో ఉన్నారు. ప్రజాసేవ చేయాలనే స్వార్థమే.కానీ తన కోసం సంపాదించుకోవాలన్న ఆరాటం మాత్రం లేదు. విలక్షణ, విజన్ ఉన్న నేతగా.. అనూహ్య రీతిలో రాజకీయాల్లోకి అడుగుపెట్టి కరుడుగట్టిన టిడిపి నేతగా రాజకీయ రంగ ప్రవేశం చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి పేద విద్యార్థులకు అండగా ఉంటూ గ్రామ ప్రజలకు సేవ చేస్తూ ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ , నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సారధ్యంలో గ్రామంలో సిసి రోడ్లను ఏర్పాటు చేసి గ్రామంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు డాక్టర్ దార అంకయ్య. ప్రజలకు ఆయన సుపరిచితుడు. ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. పార్టీ కష్ట కాలం నుంచి నేటి విజయం వరకు పార్టీ కోసం ముందుండి నడిపించారు. గ్రామానికి నిన్ను సేవా కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందుతూ ప్రజలు మెచ్చిన నాయకుడిగా, డైనమిక్ లీడర్‌గా అందరి ప్రశంసలు అందుకుంటున్నారు డాక్టర్ దార అంకయ్య. ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## కిడ్నీ బాధితుని కుటుంబానికి ఆర్థిక సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండో పట్టణంలోని గాంధీనగర్‌లో కిడ్నీ వ్యాధితో మృతి చెందిన నాగిశెట్టి హరిబాబు(28) కుటుంబానికి రాజనేని రామా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆపన్న హస్తం అందించింది. మంగళ వారం మృతునికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని గుర్తించి సాయం చేయడం విశేషం. ఇప్పటికే కిడ్నీ వైద్యం కోసం రాజనేని రామా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయం చేస్తూ వచ్చింది. గతవారం హరిబాబు మృతి చెందడంతో భార్యబిడ్డలు అనాదలయ్యారన్న విషయం తెలుసుకున్న రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధినేత రాజనేని శ్రీనివాసులు నాయుడు స్పందించి కుటుంబ పోషణ కోసం ట్రస్ట్ సభ్యులు బాబు ద్వారా 20వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ హరిబాబు కుటుంబానికి రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఇప్పటినుంచి వారి కుమార్తెను ట్రస్ట్ ద్వారా చదివించడం జరుగుతుందని తెలియజేశారు.



## ఎన్నికల హామీల దాటవేత వైఖరి చంద్రబాబుకే సొంతం

### ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దాటవేసే వైఖరి సీఎం చంద్రబాబుకే సొంత మని, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీ ధర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీకి కూడా ఓ క్లారిటీ లేదని అనేక అంశాలను ఉదహరిం చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కరొనా కష్ట కాలంలోన ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి చూపించిన మహానేతగా అభివందించారు. అందుకే ఆయనకు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఉందని స్పష్టం చేశారు. గూడూరు సనత్ నగర్ లోని తన నివాసంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఇక్కడ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈనెల 12న పార్టీ సంస్థాగత రోజు అయినా కూడా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని యువత పోరు కార్యక్రమానికి పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చినట్లు చెప్పారు. త్రైమాసిక ఫీజు రీఎంబర్స్మెంట్ పై ఇప్పటికీ ఓ క్లారిటీ లేదని విమర్శించారు. ఉచిత గ్యాస్ కూడా ఇదే కోవలోకి చేర్చారని అన్నారు. ఇలా అనేక పథకాలను, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దాటవేతతో పాలన సాగించడం చంద్రబాబుకే సాధ్యమని విమర్శించారు. ఈనెల 12అనగా రేపు జరిగే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు. నెల్లూరు జిల్లా కలెక్టర్ వద్ద యువత పోరు కార్యక్రమం జరుగుతుందని గూడూరు నియోజకవర్గ పార్టీ క్యాడర్ అక్కడకు హాజరు కావాలని సూచించారు.



## మారని స్క్రాప్ మాఫియా తీరు

(మొదటిపేజీ తరువాయి)

చెల్లించవలసిన పన్నును ఎగరగొట్టి మరి అక్రమంగా స్క్రాప్ ను తనకే చెందిన బెంగళూరులోని దుకాణానికి తరలించి అక్కడినుండి మరో రాష్ట్రానికి తరలిస్తూ కోట్ల రూపాయలకు పడగెత్తి నట్లు తెలుస్తోంది. అయితే 15 రోజులుగా వాణిజ్య పనుల శాఖ అధికారులు చేస్తున్న దాడులకు భయపడి ఇదే స్క్రాప్ మాఫీ చెందిన బడా వైసిపి నాయకుడు తట్టా బుట్టా సర్దేసి వ్యాపారాన్ని మూసివేసిన ఈ చోట మైనారిటీ కి చెందిన వైసిపి డాన్ మాత్రం తనను ఎవరు ఏమి చేయలేరని తనకు నేటికీ వైసీపీకి చెందిన ఉన్నత నాయకులు అండ పుష్కలంగా ఉందని ప్రగల్బాలు పలుకుతూ అవసరమైతే కొంత మంది అధికారుల వద్ద తాను కూటమి పార్టీలకు చెందిన వ్యక్తి అని అబద్ధాలు చెప్పుకుంటూ తన వ్యాపారాన్ని చేసుకుంటున్నాడని స్థానికంగా స్క్రాప్ వ్యాపారాలు చేస్తున్న చిన్న చిన్న డీలర్లు చెప్పు కుంటున్నారు. ఇతగాడి వ్యాపారాలకు ఓ ఆడిటర్ను సైతం ఏర్పాటు చేసుకుని అతని ద్వారా ఆర్థిక లావాదేవిలను నేరపూతూ బెంగళూరు లోనే భారీ స్థాయిలో భవనాల నిర్మాణం తోపాటు ఊటీ నందు ఎస్టేట్లు కొనుగోలు చేసి కోట్లకు పడగలెత్తాడని పుకార్లు వినిపిస్తున్నాయి. కేవలం పాత అత్తలను కొనుగోలు చేసే స్క్రాప్ దుకాణం నుండి కోట్లకు పడగలెత్తే వ్యాపారాల వరకు ఎదగాడని కూడా తెలియ వచ్చింది.అంతేకాకుండా ఖరీదైన వాహనాలను కొనుగోలు చేసి తన వ్యాపారానికి అండగా ఉండే వారికి గిఫ్టు ల రూపంలో ఇచ్చి ఉన్నాడని కూడా తెలియ వచ్చింది. అలాగే ఈ మైనారిటీ మాఫియా డాన్ కొంతమంది అవినీతి పోలీస్ సిబ్బందిని సైతం తన అక్రమాల వ్యాపారానికి సైనికులుగా వాడుకుంటున్నాడని వారికి కూడా నెలసరి మామూళ్లను సమర్పించుకుంటున్నాడని గుసగుసలు వినబడుతు న్నాయి. వీటితో పాటు మైనార్టీలకు సంబంధించిన ఏ పండగ వచ్చిన ఇతని అవినీతి సొమ్ముతో కొంతమంది మైనారిటీలకు పండగ నజరానాను అందిస్తున్నట్లు కూడా తెలియ వచ్చింది. ఇతగాడి గురించి పూర్తి వివరాలను పూర్తి సమాచారంతో నేటి దినపత్రిక సూర్య ప్రచురించనున్నది.

## అందుబాటులో 1,37,686 మెట్రిక్ టన్నుల ఇసుక

(మొదటిపేజీ తరువాయి)

అయిన అన్నమయ్య జిల్లా నుండి ఇసుక రీచ్‌ల నుండి ఇసుక తీసుకొనివచ్చి ప్రజలకు సరఫరా చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో గుర్తించిన మూడు డీసిల్టేషన్ పాయింట్లలో రెండు పెళ్లకూరు మండలం నందు, మరొకటి గూడలి గ్రామం కోట మండలం నందు ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు వచ్చాయని, ఈ ప్రదేశము నుండి ఈనెల 15లోపు ఇసుక సరఫరాను అందుబాటు లోకి తీసుకొని రానున్నారని తెలిపారు. డీసిల్టేశన్ పాయింట్ వద్ద ఇసుక తవ్వడానికి, రవాణాకు ఏజెన్సీని నియమించడం జరిగింద న్నారు. అక్కడ నుండి వినియోగదారులు ఆన్లైన్ నందు ఇసుక బుక్ చేసుకుని లేదా నేరుగా వెళ్లి ఇసుక కమిటీ నిర్ధారించిన నామ మాత్రపు రుసుము మేరకు ఇసుక తీసుకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపా రు. గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది విధులు కేటాయించడం, అలాగే రెవెన్యూ శాఖ నుండి అధికారిని ఇంఛార్జి ఏర్పాటు, పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఇసుక డీసిల్టేషన్ పాయింట్లను సంబంధిత ఆర్టీవోలు తనిఖీ చేయాలన్నారు. ఇసుక కొరకు వచ్చే వాహనాలు ఎక్కువ సమయం వేచి ఉండేలా లేకుండా త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రజలకు పాదర్శకంగా ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించా రు. స్టాక్ పాయింట్ నందు సీసీ కెమెరాలు ఏర్పాటు, 24/7 పోలీస్ గస్తీ, పోలీస్ చెక్ పోస్ట్ పాయింట్ ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని అనుమతి ఉన్నచోట మాత్రమే ఇసుక తవ్వకాలు చేపట్టాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి ఉన్నటువంటి ఇసుక రిచ్ నందు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు మరియు రవాణా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో తడ, గాదంకి, సురుటుపల్లి బార్డర్ చెక్పోస్టుల నందు పోలీసు, రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా తనిఖీ నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) రవి మనోహరాచారి, నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, గూడూరు ఏడి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు, డిడి గ్రౌండ్ వాటర్ నాగమల్లేశ్వర రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## విద్యానగర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యానగర్ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ ఆఖరి సంవత్సరం చదువుచున్న మెకానికల్ మరియు ఎలక్ట్రికల్ వాయూసు అసహి మోడీ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుజరాత్ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. మొదటగా వర్చువల్ ఎంపికలకు 37 మంది విద్యార్థులు హాజరు కాగా వారిలో 10 మంది విద్యార్థులు టెక్నికల్ రౌండ్ కు ఎంపికయ్యారు. తరువాత దెక్నికల్, హెచ్ ఆర్ రౌండ్లలో 4 మంది విద్యార్థులు (2) . ఎగ్జిక్యూటివ్ - ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ మైంటెనెన్సు వార్షిక కేతనం 3లక్షలనుండి 4 లక్షలుకు ఎంపికయ్యారు.కళాశాల డైరక్టర్ డాక్టర్ వి విజయకుమార్ రెడ్డి, కళాశాల ప్రాంగణ ఎంపకు అధికారి డాక్టర్ యన్. కిషాందర్ విద్యారులనను అనందించారు.



## ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడుకు నారాయణరావు వినతి

**కోట, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మూడవసారి ఘన విజయం సాధించి హ్యాట్రిక్ విజయాన్ని సొంతంచేసుకున్న శాసనమండలి సభ్యులు గాదె శ్రీనివాసులు నాయుడును విజయనగరంలోని ఆయన నివాసంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా విశ్రాంత ఉపాధ్యా యుల సంఘం తరఫున విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు పీ.వీ.యస్ నారాయణరావు మర్యాదపూర్వకంగా కలసి సత్కరించడం జరిగింది. విశ్రాంత ఉపాధ్యాయుల సమస్యల పైన వినతి పత్రంఅందజేశారు. గత పిఆర్సిని రీ (వ్యాలిడేట్) షెడ్యూల్ చేయాలని, నిధి యాప్ ఉద్యోగులకు ఎలాగైతే ఉపయోగపడుతుందో అదే విధంగా విశ్రాంత ఉపాధ్యాయులకు కూడా ఉపయోగపడే విధంగా నవీకరిం చాలని, 1-1-20 నుండి మానిటరీ బెనిఫిట్యిచ్చినందున, 31-12-21 మధ్య రిటైరైన ఉద్యోగులకు జీతాల బకాయిలను వెంటనే చెల్లించాలని, రిటైర్ అయిన ఉద్యోగు లకు ఇన్సూరెన్స్ కంపెనీల సహకారంతో మెరుగైన వైద్యం అందించాలని, 1-1-20నుండి 1-7-21 మధ్య రిటైరైన ఉద్యోగు లకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన డిఎ లు అన్నిటినీ విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు గత పిఆర్సిలో పెంచి న 16 లక్షల గ్రాట్యూటీని అందరికీ వర్తింప చేయాలని,తెలుగు సంవత్స రాది ఉగాది పర్వదిన సందర్భంగా ఉద్యోగులకు కరువు భత్యం చెల్లించా లని మెమోరాండంలో విన్నవించడం జరిగింది. పై డిమాండ్లను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కా రానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు హామీ ఇచ్చినట్లు నారాయణ రావు పేర్కొన్నారు.



## ఎమ్మెల్సీని కలసిన వైకాపా నాయకులు

**గూడూరు, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి తమ వంతు కృషి చేస్తామని శాసనమండలి సభ్యులు మేరుగ మురళీధర్ కి తెలియచేశారు. మంగళవారం గూడూరు లోని క్యాంపుకార్యాలయంలో ఉన్న ఎమ్మెల్సీ మేరుగను చిల్లకూరు వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగాకలిశారు. నియోజకవర్గ వైసీపీ మేధావుల ఫోరమ్ కన్వీనర్ నందవరం సుబ్బారావు ఆద్వర్యంలో వైసీపీ నాయకులు ఎల్లంటి సనత్ కుమార్ రెడ్డి, ఆళ్ళ రాజేష్ కుమార్ రెడ్డి, శివ కుమార్ రెడ్డి, కాటూరు శ్రీహరి, కొట్టు గురునాధం, మాతయ్య ఉన్నారు.



## పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే చర్యలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం పురపాలకసంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలందరూ సహకరించాలని, తడిచెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బంది వచ్చినపుడు ఇవ్వాలని కోరారు. ప్లాస్టిక్ వాడడం వలన పర్యావరణానికి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నట్లు తెలిపారు. వ్యాపారస్తులకు ఈ నెల 15వ తేదీ వరకు సమయం ఇచ్చామని ఆ తరువాత ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పురపాలక సంఘం అందిస్తున్న మౌలిక వసతులకు ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. సకాలంలో పన్నులు చెల్లించని వారి నివాసాలను జప్తు చేయడం జరుగుతుందని వెల్లడించారు .



## ఐదేళ్ల చిన్నారిపై వీధి కుక్కల దాడి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** గ్రామ సింహాలు చిన్నారిపై దాడి చేసి తీవ్రంగా గాయపరచిన ఘటన మండలంలోని దరఖాస్తులో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, బాధితుల కథనం మేరకు మంగళవారం ఉదయం దరఖాస్తు గ్రామానికి చెందిన చల్లా వెంకటేశ్వర్లు భార్య కల్పన ఇంట్లో పని చేసుకుంటుండగా భర్త వెంకటేశ్వర్లు పనిమీద బయటికి వెళ్ళాడు.ఇంటి ఆరు బయట రోడ్డు మీద ఆడుకుంటున్న వీరి కుమార్తె చల్లా చాందిని ఐదేళ్ల చిన్నారిపై కుక్క దాడి చేయగా శరీరం వెనక భాగం,మెడ, చెవి,తలపై కూడా తీవ్రంగా గాట్లు పడ్డాయి. స్థానికులు కుక్కను తరిమి కొట్టి పాపను రక్షించి కోట ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం గూడూరుకు తీసుకెళ్లారు. ప్రస్తుతం చిన్నారి గూడూరులో చికిత్స పొందుతోంది. చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారన్నారు.





## ఈ పంటపై సామాజిక తనిఖీ

### అరవపాలెంలో గ్రామసభ... ఈ-క్రాప్‌తోనే రైతుకు ప్రయోజనాలు: విఏఏ సునంద

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** 2025 రబి సీజనకు సంబంధించిన ఈ పంటపై సామాజిక తనిఖీ గ్రామసభను అరవపాలెంలో మంగళవారం నిర్వహించారు. ఏడి సుచేంద్రప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విఏఏ సునంద రైతుల వివరాలను చదివి వినిపించారు. గ్రామసభ ద్వారా రైతుల వివరాలు తెలియజేసిన ఆమె ఈ పంట నమోదు ప్రక్రియ మార్చి9 నుండి ప్రారంభమైందని పంట నమోదు చేయించుకున్న రైతులపై అభ్యంతరాలు, విన్నపాలు ఉంటే ఈనెల 19వ తేదీ లోపల తెలియజేస్తే పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఈనెల 22వ తేదీ ఈ పంట నమోదు చేయించుకున్న రైతుల తుది జాబితాను రైతు సేవా కేంద్రంలో నోటీస్ బోర్డుపై ప్రకటిస్తామన్నారు. విఏఏ సునంద మాట్లాడుతూ ఈ-క్రాప్‌లో నమోదైన పంటలకే ప్రభుత్వ సబ్సిడీ, రాయితీలు, రైతులకు విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీ రాయితులు లభిస్తాయన్నారు.ప్రతి రోజూ రైతు భరోసా కేంద్రాల వద్ద వ్యవసాయ అనుబంధ శాఖల ఉద్యోగులు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.



## భారతీయ జనతా పార్టీకి రాజీనామాలు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతాపార్టీకి పలమనేరు నియోజకవర్గంలో కొందరు నాయకులు రాజీనామాలతో పార్టీకి గట్టిదెబ్బ తగిలింది. పెద్దపంజాణి, పలమనేరు, గంగవరం మండలాలకు చెందిన బీజేపీ పార్టీలో వివిధ స్థాయిలో ఉన్న నాయకులు ఆపార్టీ క్రియాశీల సభ్యత్వాలకు, సాధారణ సభ్యత్వాలకు రాజీనామాలు చేస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 50 మంది నాయకులు భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.



## కేంద్ర ఆర్థిక మంత్రిని కలిసిన కోటేశ్వరరావు

**కోట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని వినతి**

**తీర ప్రాంత గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికపై దృష్టి పెట్టాలి**



**కోట, మేజర్‌న్యూస్:** న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను బిజెపి రాష్ట్ర మాజీ వైస్ ప్రెసిడెంట్ కె కోటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. వరుసగా ఎనిమిది సార్లు కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఎవరికి దక్కని ఘనత నిర్మలా సీతారామన్‌కు దక్కినందుకు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. కోటేశ్వరరావు పలు విషయాలపై ఆమెతో చర్చించారు. నాలుగు మండలాలకు కూడలిగా ఉన్న కోట సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోటేశ్వరరావు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.కోట సామాజిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం వందలాది మంది రోగులు వైద్యం కోసం వస్తుంటారని, మెరుగైన వైద్యం కొరకు నెల్లూరు లేదా తిరుపతి నగరాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. దీనివల్ల ప్రజలు ఆర్థిక ప్రయాసలకు లోన అవుతున్నారు. తీర ప్రాంత మండలాల ప్రజల కొరకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కోటలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అన్ని సదుపాయాలు, వసతులతో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా తీర ప్రాంత మండలాలైన కోట, వాకాడు చిట్టమూరు, చిల్లకూరు, చిట్టమూరు,దొరవారిసత్రం సూళ్లూరుపేట, తడ మండలాల ప్రజలు ప్రతి ఏటా తుఫాను తాకిడికి ఎదురు కావలసి వస్తుందని, అందువల్ల చిల్లకూరు నుంచి తడ వరకు తీర ప్రాంత మండలాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసేలా దృష్టి పెట్టాలని కోటేశ్వరరావు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ముందుగా కోటేశ్వరరావు చేసిన ఈ ప్రయత్నాన్ని, ప్రతిపాదనకు కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ కోటేశ్వరరావు అభినందించారు. అలాగే కోట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేసే విషయంలో ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడుతో మాట్లాడుతానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని కోటేశ్వరరావు తెలిపారు.

## పాఠశాలలపై విద్యాశాఖాధికారులు చర్యలు తీసుకోవాలి



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎబివిపి డిమాండ్ చేసింది. మంగళవారం పట్టణంలోని స్వర్ణాంధ్రభారతి పాఠశాల నిర్వాకంపై అందోళన చేఇన ఎబివిపి విద్యార్థులు ఉప విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఏబీవీపీ రాష్ట్ర కన్వీనర్ చిన్న మాట్లాడుతూ గూడూరు పట్టణంలో అనేక పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీ స్వర్ణాంధ్ర భారతి పాఠశాల బిల్డింగ్ పర్మిషన్ లేకుండా ప్రైమరీ పాఠశాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల్లో అర్హత గల ఉపాధ్యాయులు కాకుండా ఇతరలచే విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నట్లు ఆరోపించారు. వార్షికోత్సవం పేరుతో ఒక్కొక్క విద్యార్థి నుండి 700 రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులని ఇబ్బంది పెడుతున్నారని పేర్కొన్నారు. ఉప విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉద్యమం తప్పదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి నజీర్, ఏబీవీపీ నాయకులు నవీన్ కృష్ణ ప్రదీప్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ అధికారుల నిర్వాకంపై ఎమ్మెల్యే అసహనం

**అధికారుల వల్ల అబాసుపాలు**

**ఎన్‌హెచ్-16పై స్టాపింగ్ ఇవ్వాలి... ఎమ్మెల్యే పాశిం**



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ఆర్టీసి అధికారుల నిర్వాహంపై ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం శాసనసభ సమావేశాల్లో ఆర్టీసి అధికారుల తీరుపై మండిపడ్డారు. నియోజకవర్గ కేంద్రం గూడూరు తోపాటు వాకాడులో ఆర్టీసి బస్ డిపోలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ రెండు డిపోల్లోనూ అధికారులకు కల్పతరువుగా డిపోలు ఉన్నాయి తప్ప గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేకుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఈ డిపోల పరిధిలో ప్రజల సౌకర్యార్థం సర్వీసులు నడపాలని కోరుతున్నా కంటి తుడుపు చర్యలు చేపడుతున్నట్లు ఆరోపించారు. ఆర్టీసి అధికారుల నిర్వాకంతోనే గ్రామీణ ప్రాంతాల నుంచి ఆటోలు ఇబ్బడి ముబ్బడిగా పట్టణంలోకి వస్తుండడంతో పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నట్లు పేర్కొన్నారు. గూడూరు నుంచి కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి సన్నిధి తిరుమలకి బస్సులను ఏర్పాటు చేయాలని శాసనసభలో ప్రసంగించారు. గతంలో గూడూరు డిపో నుండి తిరుమలకి నిత్యం 15 నుంచి 20 బస్సులు నడిపేవారన్నారు. గూడూరు రైల్వే జంక్షన్ కావడంతో ఇక్కడి నుంచి వివిధ రాష్ట్రాల వారు రైళ్లలో వస్తే ఆ రైల్ల సమయాలకు అనుకూలంగా ఆర్టీసి అధికారులు బస్‌లు నడిపే వారన్నారు. కానీ ప్రస్తుతం ఒక్క బస్సు కూడా గూడూరు నుండి తిరుమలకి నేరుగా వెళ్లడం లేదు అన్నారు. వైసిపి ప్రభుత్వంలో గూడూరు తిరుమల బస్సు లన్నీ రద్దు చేసి, పుంగనూరుకి వేయించుకున్నారన్నారు. ఆ రద్దు చేసిన బస్సులను మళ్ళీ గూడూరు నుండి తిరుమలకి నడపాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా గూడూరు డిపో నుంచి చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, విజయవాడకు గతంలో సర్వీసులు నడిపేవారని విభజనాంతరం రద్దు చేశారని తెలిపారు. గూడూరు నుంచి చైన్నై, బెంగళూరు, విజయవాడ సర్వీసులు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి సహకారంతో 15బస్సులను గూడూరు డిపోకి మంజూరు చేయడం వాటిని ప్రారంభించామన్నారు. తాను సర్వీసులను ప్రారంభించడం మినహా ఆ సర్వీసులను ఆర్టీసి అధికారులు నిర్లక్ష్యంగా నిలిపి వేయడం చూస్తుంటే అధికారుల నిరాకం తెలుస్తుందన్నారు. ఈ సర్వేస్‌లకి ఆదాయం వస్తున్నా బస్సులు అన్నీ ఆపేయడం చాలా బాధాకరం అని తెలిపారు. అదే విధంగా ఈ డిపోల నుంచి తనచే బస్సు సర్వీసులు ప్రారంభించడం తిరిగి వాటిని రద్దు చేయడం వలన నియోజకవర్గంలో అబాసు పాలౌతున్నట్లు వాపోయారు. ఆర్టీసి అధికారులు కావాలని సర్వీసులు ఇష్టానుసారం నిర్వహించడం మంచి పని కాదన్నారు. దీనికి కారణమైన ఆర్టీసి అధికారులపై తగు చర్యలు తీసుకొని వెంటనే గూడూరు, వాకాడు డిపోలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గూడూరు నుండి తిరుమలకి బస్సులు ఏర్పాటు చేయాలనీ మరీ మరీ కోరుకుంటున్నానని తెలియజేసారు. అదేవిధంగా రాత్రి పది గంటలైతే గూడూరు పట్టణంలోకి బస్సులు రావని పోటుపాళెం కూడలిలోనే అధిక చార్జీలు చెల్లించి మరి దిగాల్సి వస్తుందన్నారు. దీంతో ఇకనైనా ఇక్కడ నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం 16వ నంబర్ జాతీయ రహదారిపై పోటుపాళెం కూడలి వద్ద స్టేజ్ సౌకర్యం కల్పిస్తే ప్రయాణికులకు అధిక చార్జీలు చెల్లించే పరిస్థితి తప్పుతుందన్నారు. ప్రజల కోరికని మన్నించి నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం ఆర్టీసి ఉన్నతాధికారులు చర్యలు తీసుకొనేల ఆదేశాలివ్వాలని శాసన సభాపతికి విజ్ఞప్తి చేశారు.



## ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయండి

**- చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎంపీ ల్యాడ్స్ కింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఎంపి ల్యాడ్స్ తో చేపట్టిన పనుల పురోగతిపై పిఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపి ల్యాడ్స్ కింద పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో రూ.3.07 కోట్లతో 59 పనులు మంజూరు కాగా రూ.2.17 కోట్లతో 48 పనులు పూర్తి చేయడమైనదని, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ శాఖ పరిధిలో రూ.75 లక్షలతో 17 పనులు మంజూరు కాగా రూ.43.58 లక్షలతో 14 పనులు పూర్తి కాబడ్డాయని, మున్సిపల్ శాఖలో రూ.75.57 లక్షలతో 8 పనులు మంజూరు కాగా రూ.25.72 లక్షలతో 4 పనులు పూర్తి కాబడ్డాయన్నారు. వీటితో పాటు మరిన్ని శాఖలతో కలిపి మొత్తం రూ.4.84 కోట్లతో 90 పనులు మంజూరు కావడం జరిగిందని, 69 పనులు పూర్తి కాగా 59 పనులకు సంబంధించి బిల్లులు చెల్లింపు జరిగిందని, 31 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ సమావేశానికి సి పి ఓ సాంబ శివా రెడ్డి,డ్వామా పి డి రవి కుమార్, పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, సంబంధిత డిఈ,ఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందేలా చర్యలు చేపట్టండి

**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ సేవలను ప్రజలకు పారదర్శకంగా అందించడమే ప్రధాన ఉద్దేశంగా అధికారులు సిబ్బంది పని చేయాలని ఈ దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు మండలాల ప్రత్యేక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు సకాలంలో పారదర్శకంగా అందించేలా ఉద్యోగులు సిబ్బంది పని చేయాలని ఉద్యోగుల సమయపాలన పాటించాలని ప్రభుత్వ సేవలను నిర్ణీత గడువు లోపల అందించేలా కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలు పీహెచ్ సి, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు , సచివాలయాల పనితీరు పరిశీలించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా గుర్తించిన సమస్యలను జిల్లా స్థాయిలో చర్చించి పరిష్కరించేందుకు అవకాశం ఉన్న వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, పారి స్థాయికి తగ్గ అభ్యసనా సామర్థ్యాల ను పరిశీలించుట గర్భిణీలకు అందించే సేవల గురించి తెలుసుకోవడం ఎటువంటి లోటుపాట్లు ఉన్న గుర్తించాలన్నారు. పీహెచ్ సి,సిహెచ్ సి ల పనితీరు లో భాగంగా డాక్టర్ల సమయపాలన పేషెంట్లకు అందించే వైద్యుల సేవలు, మందుల వివరాలు, మౌలిక సదుపాయాల కల్పన సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సచివాలయాలలో సిబ్బంది సమయపాలన, ఆ సచివాలయం ద్వారా ప్రజలకు అందించిన ప్రభుత్వ సేవలు అందుకు సంబంధించిన రికార్డుల పరిశీలన సంబంధిత అంశాలనుపరిశీలించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో డ్రైనేజీ తాగునీటి సమస్యలు ఉన్నట్లయితే గుర్తించాలని వీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి మండల ప్రత్యేక అధికారి వారు గుర్తించిన సమస్యలను సంబంధిత శాఖల జిల్లా అధికారులకు తెలపడం ద్వారా జిల్లా స్థాయి లో సమీక్షించడం ద్వారా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో జరుగుతున్న లోటుపాట్లను సరిదిద్దేందుకు ఇది ఒక మంచి అవకాశం అని ఈ దిశగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

## పోలవరం నుండి ప్రత్యేక హొదా వరకు అన్ని విభజన హామీలు అమలు చేయాలి

**- పార్లమెంటులో ఎంపీ గురుమూర్తి డిమాండ్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబందించిన పలు సమస్యలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో మాట్లాడారు. తమ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాణాధారమని, సాగు, నీటి భద్రత, ప్రాంతీయ అభివృద్ధికి కీలకమైన ఈ ప్రాజెక్ట్ గరిష్ట నీటిమట్టాన్ని 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు తగ్గించేందుకు చేపట్టిన చర్యలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల నిల్వ సామర్థ్యం 194 టీఎంసీ నుండి 115 టీఎంసీకి తగ్గుతుందని దీని ప్రభావం 7.5 లక్షల ఎకరాల సాగు భూమిపై, త్రాగునీటి సరఫరా, హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ఉత్పత్తిపై తీవ్రంగా పడుతుంది కాబట్టి, రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యంతోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ప్రాజెక్ట్ అంచనా వ్యయం ?30,436.95 కాగా కేంద్ర బడ్జెట్ కేటాయింపు కేవలం ?5,936 కోట్లు మాత్రమే కేటాయింపు 20% మాత్రమే కావడం ఆందోళన కలిగిస్తుందని తెలిపారు. అలాగే ప్రాజెక్ట్ ఖర్చులు మరింత పెరిగితే, అదనపు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందా? ప్రాజెక్ట్ ఆలస్యం కాకుండా చేయడానికి తగిన నిధులను ఎవరు సమకూర్చుతారు? లాంటి ప్రశ్నలను ఈ సందర్భంగా ఎంపీ సంధించారు. పోలవరం ప్రాజెక్ట్‌కు తగిన నిధులు వెంటనే విడుదల చేయాలని, అలాగే ప్రాజెక్ట్ అధికారుల కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తరలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఆమోదానికి గత ప్రభుత్వం కృషి చేసిందని చెబుతూ, వాటిలో 5 కాలేజీలు ఇప్పటికే ప్రారంభమై, 2,550 మెడికల్ సీట్లను అందుబాటులోకి తెచ్చాయని తెలిపారు. అయితే, ప్రస్తుత టీడీపీ–ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తోందని, ఇది సామాన్య ప్రజలకు తీవ్ర నష్టం కలిగించే చర్య అని సభ దృష్టికి తెసుకెళ్లారు. పులివెందులలోని డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి మౌలిక వసతుల లేమి కారణంగా నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతులు రద్దు చేసిందని ఇది ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన మెడికల్ సీట్లను ప్రస్తుత తిరస్కరించిందని, 'అవసరమేలేదు' అని కేంద్రానికి లేఖ రాసిందని, ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల హక్కుల దోపిడి అని దుయ్యబట్టారు. ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కు కర్మాగారం భవిష్యత్తు ప్రస్తుతం అనిశ్చితిలో ఉందని, 14 వేల కాంట్రాక్ట్ కార్మికులు నష్టపోయారని, వారిలో 3,600 మందికి పాస్‌లను రద్దు చేశారని తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ చేయబడుతుందా లేదా? ఉక్కు కర్మాగారానికి కావాల్సిన మైనింగ్ అనుమతులు రాష్ట్రానికి అందుతాయా లేదా? ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తక్షణమే స్పష్టమైన సమాధానం చెప్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ప్రకారం, అప్పటి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అయిన తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఉన్న దుగ్గిరాజుపట్నంలో ప్రధాన పోర్టును అభివృద్ధి, వైఎస్ఆర్ కడప జిల్లాలో సమగ్ర ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో కూడా ప్రత్యేక హొదాకు ఎలాంటి కేటాయింపులు లేవని అన్నారు. అలాగే బహుపాక్షిక సంస్థల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తామని తెలుపుతున్న ?15 వేల కోట్ల రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లించాలా, లేక కేంద్రం భరిస్తుందా తెలపాలని కోరారు.

## ఛత్రపతి మహారాజ్ దివాస్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శంభాజీ మహారాజ్ బలిదాన్ దివస్ పురస్కరించుకొని పట్టణంలో ఉన్న ఆర్ఆర్ పిక్చర్ ప్యాలస్ లో ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన చావా చిత్రాన్ని ప్రదర్శించారు. విశ్వహిందూ పరిషత్ శ్రీకాళహస్తి సంయోజక్ శశాంక్ మాట్లాడుతూ శంభాజీ మహారాజ్ యొక్క జీవితాన్ని వారి త్యాగాని ప్రజలందరూ గుర్తు పెట్టుకొని దేశ భక్తులుగా మారాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్. బీజేపీ పూర్వ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప. బజరంగ్దళ్ గూడూరు జిల్లా అధ్యక్షులు శాండీల్య్, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు పాడిరి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



## విద్యార్థుల అభ్యసన సామర్థ్యంపై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు చర్చించాలి

**- చిత్తూరు జిల్లా కలెక్టర్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో విద్యానభ్యసిస్తున్న విద్యార్థులలో అభ్యసన సామర్థ్యం పెంపుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం నుండి సమగ్ర శిక్ష ఏపిసి వెంకట రమణతో కలసి 5వ తరగతి విద్యార్థులలో మాతృభాష అయిన తెలుగు, గణితం,తదితర పాఠ్యాంశాలలో అభ్యసన సామర్థ్యాల పెంపు పై ఎంఈఓ లు, హెచ్ఎం లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం 5వ తరగతి నుండి 6వ తరగతికి వెళ్ళే విద్యార్థులకు తెలుగు, గణితం, ఇంగ్లీషు, తదితర పాఠ్యాంశాలలో కనీస జ్ఞానం పొందేలా హెచ్ఎం లు, టీచర్లు కృషి చేయాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పై తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు తరచూ చర్చించాలన్నారు. రానున్న 40 రోజుల వ్యవధిలో విద్యలో వెనుకబడిన విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యలో వెనుకబడిన 5వ తరగతి విద్యార్థుల జాబితాను మండలాల వారీగా తయారు చేసి ఎంఈఓ లకు పంపడం జరుగుతుందని,సమగ్ర శిక్ష అధికారులు ఎంఈఓ లు సమగ్ర ప్రణాళికలు రూపొందించి ముందు కెళ్లాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి మెరుగైన విద్యను అందించడం ఒక భాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రాథమిక విద్య సమయంలో విద్యార్థులకు చదవడం, రాయడం, గణితంలో కనీస జ్ఞానం లేకపోతే భవిష్యత్తు లో చాలా సమస్యలను ఎదుర్కొంటారన్నారు. సమ్మర్ క్యాంప్ లు నిర్వహించాలన్నారు.






## కానిస్టేబుల్ పోస్టులకు తుది రాత పరీక్షలు నిర్వహించండి

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కానిస్టేబుల్స్ పోస్టుల భర్తీలో ఆపాదించబడిన కేసులన్ని క్లియర్ చేసి,త్వరితిగతిన తుది వ్రాత పరీక్షలను నిర్వహించి నిరుద్యోగ కానిస్టేబుల్స్ జీవితాలలో వెలుగు నింపాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రిని నిరుద్యోగ కానిస్టేబుల్స్ యువకులు తమ ఆవేదనను వెల్లుబుచ్చుతూ వేడుకున్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో దాదాపు 40 వేలకు పైగా కుటుంబాలు ఈ పోస్టుల భర్తీకై ఎదురు చూస్తున్నాయని,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. సమావేశంలో కోచ్ కిరణ్ కుమార్, సురేష్,హేమాద్రి,హరికృష్ణ,వెంకటేష్ ,తరుణ్ ,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో ముస్లింలు ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదు

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే బొజ్జల**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైయస్సార్ పార్టీ ప్రభుత్వ పాలనలో ఎటువంటి అభివృద్ధకి నోచు కోని ముస్లిం మైనార్టీలు మసీదులు, దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలలో సభాపతి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల మాట్లాడుతూ ముందుగా నా ముస్లిం సోదరులకు రంజాన్ ముబాకర్ తెలియజేశారు. శ్రీకాళహస్తిలో ముస్లిం సోదరులు అధికంగా ఉన్నారని, గడిచిన ఐదు సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోనిది ఏముంది అంటే అది ముస్లిం సోదరులు అని తెలిపారు. తమ ద్వారా కోరేది ఏమంటే యానువల్ మెంటెనెన్స్ కింద కొంత మొత్తంను మసీదులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాళహస్తిలో మసీదులు 22, దర్గాలు 10, షాదికానాలు 4, ఈద్గాలు, బరియర్ గ్రౌండ్స్ 6 ఉన్నాయని, గత ప్రభుత్వ పాలనలో ఇవి ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ముస్లిం సోదరులు పవిత్ర రంజాన్ మాసంలో నమాజ్ చేసుకునేందుకు సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, దర్గాలు, షాదికానాలు, ఈద్గాలు, బరియర్ గ్రౌండ్‌లో సౌకర్యాలు లేక ముస్లిం సోదరులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. యానువల్ మెంటెనెన్స్ కింద కొంత మొత్తంను మసీదులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. దర్గాలు, షాదికానాలు, ఈద్గాలు, బరియర్ గ్రౌండ్స్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముస్లిం సోదరుల తరపున శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి కోరారు.



# ఘనంగా మేయర్ జన్మదిన వేడుకలు

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర మేయర్ ఎస్ అముద జన్మదిన వేడుకలు నగర పాలక కార్యాలయంలో మంగళవారం వేడుకగా జరిగాయి. నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్ మేయర్ పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. నగరపాలక పరిధిలో ప్రజారోగ్య విభాగం, రెవెన్యూ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, మెప్మా విభాగాల అధికారులు, ఉద్యోగులు మేయర్‌కి పుష్పగుచ్చాలు అందించి, శాలువలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర, సీఎంఎం వెంకటరమణ, మేనేజర్ గోపాలకృష్ణ వర్మ, నగరపాలక అధికారులు, ఉద్యోగులు, వార్డు కార్యదర్శులు మేయర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఓరుగంట చారిటబుల్ ట్రస్ట్ కమిటీ ఎన్నిక



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఓరుగంటి రామలింగయ్య శెట్టి. మంగమ్మ చారిటీస్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా కోటిలింగాల దయా గుప్తా, చైర్మన్ కోటిలింగాల శశిధర్ ఇతర మెంబర్లను ఎన్నుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణం బజార్ వీధిలో ఓరుగంటి చెంగయ్య సత్రంలో నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. ముందుగా కలశ స్థాపన గావించి వాసవి మాత చిత్రపటానికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా కోటిలింగాల దయా గుప్తాను, చైర్మన్ కోటిలింగాల శశిధర్, మెంబర్లుగా ఏ బాలాజీ కృష్ణ, ఎం జె స్వరూప్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ శశిధర్ గుప్త, మెంబర్ స్వరూప్ సంయుక్తంగా మాట్లాడుతూ తమకు చైర్మన్ మెంబర్లగా అవకాశం కల్పించిన ఆర్యవైశ్య సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ చారిటబుల్ ట్రస్ట్ కోసం తమ వంతు కృషి చేస్తామని వారు తెలిపారు.

## ఇసుక అక్రమ రవాణాపై దాడి చేసి నిల్వను సీజ్ చేసిన సిఐ



**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గం సత్యవేడు మండలానికి చెందిన అల్పగుంట గ్రామానికి సమీపమందు అటు నాగలాపురం మండలానికి చెందిన బీడు బంజర భూమి నందు ప్రభుత్వ రీచ్ నుండి తీసుకొచ్చిన ఉచిత ఇసుకను కొంతమంది ఇసుక అక్రమ రవాణా కారులు అనధికారికంగా నిల్వ ఉంచి రాత్రి సమయాలలో తమిళనాడుకు తరలిస్తూ వస్తున్న నేపథ్యంలో, మంగళవారం నాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడుకు అందిన పక్కా సమాచారం మేరకు ఈ అనాధికారిక ఇసుక నిలవపై దాడిచేసి సుమారు 15 యూనిట్ల ఇసుకను సీజ్ చేయడమైనది. ఈప్రాంతాన్ని పరిశీలించిన సిఐ బృందం ఇసుక అక్రమ రవాణా గత కొద్ది కాలంగా ఇక్కడ నిర్వహిస్తున్నట్టుగా ఆనవాలు గుర్తించడంతో ఈ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిని గూర్చిన దర్యాప్తు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. సీజ్ చేసిన ఇసుక నిల్వను నాగలాపురం రెవిన్యూ అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో సత్యవేడు ఎస్సై రామ స్వామి పోలీస్ కానిస్టేబుల్స్ అయినా ఈశ్వర్‌రెడ్డి చెల్లయ్య గుణశేఖర్ అశోక్లు పాల్గొన్నారు.

## జెడ్పీ పాఠశాలకు కుర్చీలు విరాళం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని అప్పిన పల్లి జెడ్పీ హైస్కూల్‌కు గతంలో ప్రధానోపాధ్యా యులుగా పని చేసి పదవీ విరమణ చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వాసుదేవప్రసాద్ 10వేలు రూపాయలు విలువచేసే కుర్చీలను పాఠశాలకు విరాలంగా అందించారు. ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందకుమార్ మాట్లాడుతూ గతంలో హెచ్‌ఎంగా పనిచేసిన వాసుదేవప్రసాద్ పాఠశాల అభివృద్ధికి ఎంతోకృషిచేశారని పేర్కొన్నారు. తనవంతుగా పాఠశాల కోసం కుర్చీలను విరాళంగా అందించడంపట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు వెంకటేశ్వర్రెడ్డి, గోపి, ఉదయ్ కుమార్, శంకర్, ప్రసన్న, శ్రీదేవి, హరికృష్ణ, సోమశేఖర్, భాను, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** స్థానిక బస్టాండ్ సెంటర్‌లో బుధవారం ఉదయం 9 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ పాదర్తి హరనాథ్ రెడ్డి తెలిపారు. బస్టాండ్ సెంటర్‌లో పార్టీ జెండాను ఎగురవేసి, అనంతరం వైయస్సార్ విగ్రహం కు పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించనున్నట్లు తెలియజేశారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాత్రికేయ సోదరులు ( ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా) ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# కుప్పం యువతకు మరిన్ని ఉపాధి అవకాశాల కల్పనకు కృషి

**- కడా పిడి వికాస్ మర్మత్**



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం యువతకు మరిన్ని ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తున్నామని కడపిడి వికాస్ మర్మత్ తెలిపారు. మంగళవారం కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) భాగస్వామ్యంతో నిర్వహించిన 1ఎం 1బి జాబ్ మేళాకు చిత్తూరు మరియు కుప్పం ప్రాంతాల నుండి ఉపాధి నిమిత్తం యువత హాజరయ్యారు. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ స్థానిక యువతకు పరిశ్రమ నిపుణులతో కలిసి పనిచేయడానికి, ఉపాధిని పొందేందుకు ఒక వేదికగా ఉద్యోగ మేళా ఉపయోగపడుతుందన్నారు. కుప్పంను ఉద్యోగ అవకాశాల కేంద్రంగా మార్చడానికి భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగ మేళాలను నిర్వహించేందుకు చర్యలు చేపడతామన్నారు. గ్రీన్ స్కిల్స్ అకాడమీ కెరీర్ రెడీనెస్ సెంటర్, యువతకు బలమైన ఉపాధి అవకాశాలతో కుప్పాన్ని ఒక మోడల్ నియోజకవర్గంగా మార్చాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ఈ జాబ్ మేళాను కు పరిశ్రమల నాయకులు మరియు 1ఎం 1బి బృందం సభ్యులు ప్రారంభించగా కుప్పం, చిత్తూరు జిల్లా, చుట్టుపక్కల ప్రాంతాల నుండి యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. జాబ్ మేళా యొక్క ప్రాథమిక లక్ష్యం ఆంధ్రప్రదేశ్ యువతకు, ముఖ్యంగా చిత్తూరు, కుప్పం ప్రాంతాల నుండి ఉపాధి అవకాశాలను కల్పించడం. తయారీ, రిటైల్, ఎలక్ట్రానిక్స్, టెలికాం, బిఎఫ్ఎస్ ఐ, విద్యతో సహా బహుళ రంగాలలో 700 కంటే ఎక్కువ ఉద్యోగ ఖాళీలను ఉద్యోగార్థులకు అందుబాటులో ఉంచడం, అదనంగా, హాజరైనవారు కెరీర్ మార్గదర్శకత్వం, నైపుణ్య అభివృద్ధిపై ఇంటరాక్టివ్ సెషన్లలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పీఎస్ మునిరత్నం, కుప్పం కడ ఆఫీసర్ వికాస్ మర్మత్, నియోజకవర్గ విస్తరణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు, టీటీడీ బోర్డు మెంబర్ వైద్యం శాంతారామ్, ఎక్స్ ఎంపీపీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు స్కిల్ ఆఫ్ చిత్తూర్ డిజిటల్ ట్రైనింగ్



**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎంపీడీవో కార్యాలయపు సమావేశ మందిరంలో రైతు సేవా కేంద్రం సిబ్బందికి, రైతులకు స్కిల్ అప్ చిత్తూరు డిజిటల్ ట్రైనింగ్‌లో భాగంగా మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఈ శిక్షణా కార్యక్రమం లో స్మార్ట్ ఫోన్ ఉపయోగించి వాతావరణ సమాచారం తెలుసుకోవడం ,తద్వారా వాతావరణ సమాచారానికి అనుగుణంగా వ్యవసాయ పనులు చేపట్టడం ,వివిధ మార్కెట్‌లలో వివిధ పంటల ధరల గురించి తెలుసుకొని ఏ మార్కెట్ లో ఎక్కువ ధర ఉందో అక్కడ తమ పంట అమ్ముకోవచ్చని తెలిచేయడం జరిగింది. అదే విధంగా పంటలకు సంబందించి యూ ట్యూబ్ లో సమాచారం తెలుసుకొనే విధానం, వివిధ రకాలైన యాప్ లు ప్లాంటిక్స్, ఎన్‌పిఎస్ఎస్. వ్యవసాయం, అగ్రి సెంట్రల్ వంటి వాటిని ఉపయోగించి పంటల యాజమాన్య పద్ధతులు, చీడ పీడలు గుర్తించడం వాటి నివారణ పద్ధతులు తెలుసుకోవడం గురించి, మార్కెటింగ్ వివరాలు కూడా పూర్తి గా తెలుసు కోవచ్చని అవగాహన కల్గించడమైనది. రైతులకు అవసరమైన సమాచారాన్ని ఇచ్చే యూ ట్యూబ్ ఛానల్స్ అయిన పాడిపంటలు, రైతు నేస్తం, అన్నదాత, రైతు బడి మొదలయిన వాటి గురించి అవగాహన కల్గించారు. అలాగే ఇక్కడ శిక్షణ తీసుకున్న సిబ్బంది, రైతులు వాళ్ళ గ్రామంలో ఉండే మిగిలిన రైతులందరికి శిక్షణ ఇవ్వాలన్నారు. పథకాలు, నాణ్యమైన అధిక దిగుబడి నిచ్చె నూతన యాజమాన్య పద్ధతులు, నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని అధిక లాభాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో శిక్షణ అధికారి నదీమ్, పర్యవేక్షక అధికారి ఆర్. జె ఉమామహేశ్వరీ స్థానిక వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు వేలంలో రూ.1.12 కోట్ల ఆదాయం



**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ కు వివిధ వనరుల ద్వారా రూ 1,12,15,000లు ఆదాయంగా సమకూరినట్లు ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు మంగళవారం సంవత్సర కాల పరిమితితో కొండపై నిర్వహించిన వేలంపాటలో కొండపైన కొబ్బరి చిప్పలు పైచిప్ప సేకరించుకునే హక్కును రామకృష్ణ రూ 7.40లక్షలు హెచ్చుగా పాడి దక్కించుకున్నారు ఫోటోలు తీసుకునే హక్కును కిరణ్ కుమార్ రూ 1.79 లక్షలు కోళ్లు విక్రయించుకునే హక్కును లవ కుమార్ రూ 6.80 లక్షలు కొండపైన నాలుగు దుకాణాలలో పవిత్ర దారాలు ఫోటోలు బొమ్మలు కలకండ వగైరాలు విక్రయించుకునే హక్కును శివకుమార్ రూ 69 లక్షలు కొండ కింద క్యాంటీన్ ఐస్ క్రీములు కూల్ డ్రింక్స్ విక్రయించుకునే హక్కును రామకృష్ణ రూ 6.35 లక్షలు కొండపైన క్యాంటీన్ ఐస్ క్రీమ్ కూల్ డ్రింక్స్ విక్రయించుకునే హక్కును మల్లికార్జున రూ 20.90 లక్షలు హెచ్చుగా పాడి దక్కించుకున్నారు హెచ్చుగా పాడి దక్కించుకున్న ఇన్స్పెక్టర్ శశి కుమార్ ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

## నారీ శక్తిమనులకు పర్యావరణ హిత సైకిల్ పంపిణీ



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** కుప్పం నారే శక్తిమనులకు కుప్పం ముద్దుబిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం మంగళవారం నాడు గుడిపల్లి మండల అధ్యక్షులు బాబు నాయుడు ఆధ్వర్యంలో పర్యావరణహిత సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బాబు మాట్లాడుతూ మహిళలు వంటింటి కుందేలుగా మిగిలిపోకూడదని ఉద్దేశంతో వారు కూడా ఎవరిపై ఆధారపడకుండా వారి సొంత కాళ్లపై నిలబడాలని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ హయాంలో మహిళలకు అనేక పథకాల ద్వారా ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కల్పిస్తున్నారని. వాటిని అందరూ కూడా సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ముందుకెళ్లాలన్నారు. ఈ సైకిల్ అన్ని కూడా రాయితీపై అందించడం జరిగిందంటూ తెలిపారు. తమ నాయకుడు తమను గుర్తుపెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యంగా తమ నియోజకవర్గ ప్రజలను సొంత బిడ్డల్లా చూసుకుంటున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గుడిపల్లి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, వెలుగు సంఘాల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్టేట్ మేధావుల సెక్రటరీగా జగదీశ్వర్ రెడ్డి ఎన్నిక



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పూతల పట్టుకు చెందిన జగదీశ్వర్ రెడ్డిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్ సిపి మేధావుల సెక్రటరీగా నియమించిన పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. అలాగే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియ జేశారు. జగదీశ్వర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ మేధావుల సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు గజ మాలలతో దృశ్యాలతో ఘనంగా సన్మానించారు అదేవిధంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీ చైర్మన్ కుమార్ రాజా బుల్లెట్ సురేష్ పూతలపట్టు స్థానిక సర్పంచ్ మాసిలమని సర్పంచ్ ఎమ్మెస్ మనీ కో ఆప్షన్ నెంబర్ ఖాదరవల్లి రిపోర్టర్లు జి మని రమణ గురునాథ్ ఆనందం హేమ కుమార్ దళిత నాయకులు మాజీ సర్పంచ్ రాజేంద్రన్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు జైపాల్ షణ్ముగం త్యాగరాజులు మొరగయ్య వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఆళ్లమడుగులో ముమ్మరంగా పారిశుద్ధ్యం పనులు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలం లోని ఆళ్లమడుగు గ్రామపంచాయతీలో మంగళ వారం పారిశుధ్యం నిర్వహణ చర్యలు డిడిఓ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా చేపట్టారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్టులను తొలగించారు. పేడ దిబ్బలు, చెత్తాచెదారాలను తొలగించి శుభ్రపరిచారు. చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, టిడిపి నేత దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు



**యాదమరి, మేజర్‌న్యూస్:** చిత్తూరు కలెక్టర్, పథక సంచాలకులు ఆదేశాల మేరకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ఎపీఓ బాల తెలిపారు. అందులో భాగంగా మంగళవారం మాధవరం గ్రామపంచాయతీలో డాక్టర్ సహకారంతో ఆశ వర్కర్ల ద్వారా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భూదేవి, గౌతమి ఆశ వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ మనోహర్ పాల్గొని కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించారు.

# ఎస్ఐ లోకేష్‌ను కలిసిన వడ్డెర సంఘం నాయకులు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పోలీస్ స్టేషన్ నందు మంగళవారం ఎస్సై లోకేష్‌ను వడ్డెర సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎస్సైకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులుసాతర్ల సుబ్రహ్మణ్యం దేరంగుల జయకుమార్, బి వెంకటరమణ, మునెప్ప, గంగాధర, ఉలవలదిన్నె గంగాధర నాగప్ప, శ్రీనివాసులు, దేవరాజు, టైలర్ రాజా, తదితరులు పాల్గొన్నారు

# సదాశివేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ సుద్ధ గుంట వద్ద వెలసిన శిష్ట సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయంలో ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయం వద్ద నందీశ్వరునికి ప్రదోష పూజ వేద పండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కోదండపాణి మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల వినియోగంపై విద్యార్థులకు అవగాహన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మరుగు దొడ్ల ఆవశ్యకత, వినియోగంపై మండ లంలోని రాయలపేట, కోగిలేరు ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మంగళ వారం డీఎల్డీఓ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి, పెద్దపంజాణి మండలం ప్రత్యేక అధికారి వెంకటశేషయ్య ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భోజనానికి ముందు సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ఆరుబయట మలవిసర్జన చేయకూడదని, దీని వలన రోగాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లి తండ్రులకు అవగాహన కల్పించి, ప్రతి కుటుంబానికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోగిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత, ప్రధానోపాధ్యాయుడు లోకేష్, ఉపాధ్యాయులు, ఎంసీఓ సుధాకర్ పాల్గొన్నారు.

# అనాధీనం భూముల్లో అక్రమ కట్టడాలు అనుమతి లేదు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని చిట్టత్తూరు రెవెన్యూ లెక్క దాఖలా అసైన్మెంట్ భూములు 1500 ఎకరములు కలవు ఈ భూములు శ్రీకాళహస్తి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరం ఉండడంతో, స్థానికులు కాకుండా,శ్రీకాళహస్తి తిరుపతి, తిరుత్తని, చిత్తూరు, ఇతర ప్రాంతాల వారు కన్నేసి, అనాధీనం భూముల్లో అక్రమ కట్టడాలు కడుతుంటే గత ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తూ భూముల పందారం చేసింది నేడు కూటమి ప్రభుత్వ హయాంలో వచ్చిన అధికారులు ఈ అక్రమాలను గుర్తించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగినది. అందులో భాగంగా ఈ దినం తొట్టంబేడు తాహసిల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు వీఆర్వో వీఆర్ఏలు కలిసి ఈ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. అని తొట్టంబేడు తాహసిల్దార్ మధుసూదన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్టత్తూరు రెవెన్యూ పరిధిలో గవర్నమెంట్ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా భూముల్లోకి ప్రవేశిస్తే చట్ట రిత్యా చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.



# ఘనంగా మహిళలకు సన్మానం

**పలమనేరు మేజర్ న్యూస్ :** గంగవరం మండలంలోని నడింపల్లి గ్రామంలో ఉన్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రిమ్మర్స్ వికలాంగుల పాఠశాలలో మహిళలకు సన్మాన కార్యక్రమాలు డాక్టర్ సుధాకర్, ప్రిన్సిపాల్ తనుజ,వాళ్ళు సిబ్బందితో కలసి పలమనేరు పట్టణానికి చెందిన విశ్వనాథంశెట్టి, భార్య కుమారమ్మ, ప్రేమ, లీల, వాణి, తదితరులను సీతారామాంజనేయ భక్తి మండలి గ్రూప్ తరపున ఘనంగా సన్మానం నిర్వహించారు.



## కట్నం కోసం భర్త కిరాతకం.. భార్యపై కత్తి, స్క్రూడ్రైవర్‌తో దాడి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** పుట్టింటి నుండి కట్నం తీసుకొని రాలేదని భార్యపై భర్త అతి కిరాతకంగా దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని టెంకాయతోపు పొలాల వద్ద రెండు రోజుల ముందు జరిగిన ఘటనపై మంగళవారం కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై కె.నాగరాజు తెలిపిన వివరాలు మేరకు అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు గ్రామానికి చెందిన లక్ష్మిప్రియా శ్రీకాళహస్తి రూరల్ పట్టణం గుంటకింద పల్లి గ్రామానికి చెందిన హెమకుమార్ ప్రేమించి పెద్దలను ఎదురించి వివాహం చేసుకున్నారు. ఇలా సాఫీగా సాగుతున్న వారి జీవితంలో కట్న పిశాచి భర్త హేమకుమార్ లో చొరబ డింది. ఎలాగైనా పుట్టింటి నుండి కట్నం వసూలు చేసుకొని రావాలని పలుమార్లు భార్య లక్ష్మిప్రియకు చెప్పిన ఆమె నిరాకరించ డంతో భర్త హేమకుమార్ భార్యను చంపేం దుకు పూనుకున్నాడు. హాస్పిటల్‌కి తీసుకొని వెళ్తానని అని నమ్మించి టెంకాయతోపు తపొలాల వద్ద కత్తి, స్క్రూడ్రైవర్‌తో దాడి చేశారు. ఇది గమనించిన స్థానికులు దాడికి గురైన లక్ష్మి ప్రియాను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మహిళల ఆర్థిక స్వాలంభన దిశగా చంద్రబాబు అడుగులు



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** మహిళల ఆర్థిక స్వానంబన దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు చేపడుతున్నారని జిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్ , రాష్ట్ర అధికార ప్రతినిధులు వెంకిటీల సురేంద్ర కుమార్ , సప్తగిరిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మహిళల పక్షపాతి అని, స్వర్గీయ ఎన్టీఆర్ టిడిపి స్థాపనతోనే మహిళలకు మంచి రోజులు వచ్చాయని, దేశంలోనే మొట్టమొదటగా కుటుంభ ఆస్తులలో మహిళలకు సమాన హక్కు కల్పించారన్నారు. స్థానిక సంస్థలలో, విద్యాసంస్థలలో, ఉద్యోగాలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించారన్నారు.సీఎం చంద్రబాబు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారిలో చైతన్యం, ఆత్మ సైర్యం కల్పించారన్నారు. మహిళలను రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా ముందుకు తీసుకు వస్తున్న పార్టీ టిడిపి అని, సీఎం చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి మహిళల ఆర్థిక స్వాలంబన కోసం అనేక కార్యక్రమాలకు, పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు పలు కార్యక్రమాలు ప్రారంభించారు. "ఉమెన్ ఫర్ ఉమెన్ బై ఉమెన్" కార్యక్రమంలో భాగంగా లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులను రికార్డు స్థాయిలో విక్రయించారు. సమావేశంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ , జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మేషాక్ లు పాల్గొన్నారు.

# ఎన్‌సిడిసిడి సర్వే తనిఖీ



**యాదమరి, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కమ్యూనికబుల్ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ సర్వేను జిల్లా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ ప్రవీణ యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సంత గేటు గ్రామంలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సర్వేపై పలు అనుమానాలు వస్తున్న నేపథ్యంలో డాక్టర్ ప్రవీణ రాండంగా యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సంత గేటు గ్రామాన్ని ఎంచుకొని అక్కడ సర్వే చేపట్టారు. ప్రధానంగా సర్వే చేస్తున్న సమయంలో ఇంటి దగ్గర లేని వారిని చనిపోయిన విధంగా గ్రామం వదిలి వెళ్లినట్లుగా పలు ప్రాంతాల్లో నమోదు చేస్తున్న నేపథ్యంలో రాండంగా తనిఖీ చేసే నిమిత్తం వచ్చినట్లు డాక్టర్ పేర్కొన్నారు. ఎన్సీడీ సర్వే 100% పూర్తి చేస్తేనే రోగులకు ప్రజలకు సరిపడా మందులు వైద్య సేవలను ప్రభుత్వం అందించేందుకు సిద్ధంగా ఉందని కనుక ఈ సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని తనిఖీలు చేపడుతున్నామన్నారు. యాదిమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో తనిఖీ ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని ఆమె అన్నారు. యాదమరిలోని సిబ్బంది సర్వే ను సంతృప్తికరంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రవీణ చెప్పారు. ఈ తనిఖీ సమయంలో డిపీఎమ్ఓ రాండంగా తనిఖీ నిర్వహించి సంతృప్తిని వ్యక్తం చేశారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవలె అన్నిచోట్ల సర్వే లో ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని ఆమె అన్నారు. యాదమరిలోని సిబ్బంది సర్వేను సంతృప్తికరంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ప్రవీణ్ చెప్పారు. ఈ తనిఖీ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదలకు ఇల్లు మంజూరయ్యే విధంగా అధికారులు విధులు నిర్వహించాలి

**– మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని కొత్తపేట సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మంగళవారం అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధతో పేద ప్రజలకు ఇల్లు ఇవ్వాలని సంకల్పంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకొని ముందుకు వెళ్తున్నారు. రాష్ట్ర ముఖ్యంత్రితో పాటు అధికారులు నాయకులు కలిసి ప్రయాణించి ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఇంచార్జ్ అప్పు (ముఖేష్), విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్,మాజీ ఎంపిటిసి కృష్ణ, మాజీ వార్డ్ సభ్యులు జయలక్ష్మి, మహేంద్ర, ఆర్ముగం నాగరాజ్ మదన్ జనసేన మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ఆవిర్భావ దినోత్సవం, యువత పోరు కార్యక్రమాలను విజయవంతం చేయాలి





**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం నెల్లూ రు నగరంలోని వైకాపా ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జరుగునున్న వైసిపి ఆవిర్భావ దినోత్సవం, యువత పోరు కార్యక్రమాలను విజయ వంతం చేయాలని పట్టణ వైసిపి అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, మం డల పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్‌లు ఒక సంయుక్త ప్రకటనలో పిలుపునిచ్చారు. అలాగే నాయుడుపేట పట్టణంలో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో జరుగునున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం, యువత పోరు కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

# పారిశుద్ధ్యాన్ని పాటించండి - రోగాలు నివారించండి



**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండలంలోని వేపనపల్లి, తేనెపల్లి, పి.కొత్తకోట, కమ్మ గుట్టపల్లి, చెట్టిపిరాళ్ల పంచాయతీలలో ఇంటింటికి వెళ్లి ప్రజలకి పారిశుద్ధ్యం గురించి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ వో పీఆర్‌డి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి గ్రామాలలో పరిశుభ్రంగా ఉంచాలి తడి చెత్త పొడి చెత్త వేరు చెత్త సేకరించడానికి గ్రామానికి వస్తున్న చెత్త బండి లోనే వేయాలి.ఇంకా వర్షాలు మొదలవుతాయి గ్రామాలలో ఎక్కడ నీరు నిల్వ ఉండకూడదు అలా ఉండినచో పంచాయతీ సెక్రెటరీ కి, సర్పంచి కి తెలియచేయండి గ్రామాలను పరిశుభ్రం చేసి రోగాలని నివారించండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి శ్రీనివాసులు పంచాయితీ కార్యదర్శులు లక్ష్మి, ఢిల్లీ బాబు శ్రీరాములు, హేమలత, సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా వెదురుకుప్పం మండలం బొమ్మెపల్లి గ్రామ పంచాయతీ యూకే మర్రిపల్లి గ్రామంలో శ్రీకృష్ణ భజన మందిరం కలదు. సదరు దేవాలయాన్ని దేవాదాయ శాఖ నందు సెక్షన్ 43 కింద రిజిస్ట్రేషన్ చేయుదలచినాము. ఇందుకు సంబంధించి ఏదైనా అభ్యంతరాలు ఉన్న యెడల సహాయ కమిషనర్, దేవాదాయ శాఖ చిత్తూరు వారి కార్యాలయం నందు 15 రోజుల లోపు అభ్యంతరాలు తెలియజేయగలరు.

ఇట్లు: **ఆలయ కమిటీ**
**శ్రీకృష్ణ దేవాలయం**
యూకే మర్రిపల్లి.

## సిద్దేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.20కోట్లు మంజూరు చేయాలని సీఎంకి పులివర్తి నాని వినతి

**చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిసహకారం అందిస్తానని పులివర్తి నానికి చంద్రబాబు నాయుడు హామీ**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని యర్రావారిపాళ్యం మండలం, నెరబైలు పంచాయతీ పరిధిలో ఉన్న పవిత్ర పుణ్యక్షేత్రం తలకోన సిద్దేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని కంకణంకట్టుకున్నారు. అందులో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని పులివర్తి నాని కోరారు. ఆలయ ప్రాంగణంలో కోనేరు, స్నానాల గదులకు మరికొన్ని అభివృద్ధి పనులకు ఆలయ అధికారులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల నుంచి వివరాలు సేకరించి వాటికి సుమారుగా 20 కోట్ల రూపాయలు వ్యయం అంచనావేసి ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వివరించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి గత కొద్దిరోజులకు మునుపు జరిగిన మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్లపై ఆరా తీసి అంగరంగ వైభవంగా మహాశివరాత్రి నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయఅభివృద్ధికి కావలసిన నిధుల గూర్చి సానుకూలంగా స్పందించిన చంద్రబాబు నాయుడు వీలైనంత త్వరలోనే నిధులు మంజూరు చేయ డానికి ప్రయత్నిస్తానని ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు. పులివర్తి నానిసానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి అభయం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామివారు తెప్పలపై భక్తులకు అభయమిచ్చారు. ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో వైభవంగా ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు విద్యుద్దీపాలతో అందంగా అలంకరించిన తెప్పపై స్వామివారు ఆశీనులై పుష్కరిణిలో మూడుసార్లు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చినజీయర్ స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్

(మొదటిపేజీ తరువాయి)



కలసి మందుబాబుల జేబులకు చిల్లులు పెడుతున్నారు. మద్యం షాపుల యజమానులు, బెల్టాపుల నిర్వాహకులు ఒక్కటైపోయారు. వారు అనుకున్నదే ధరగా అమలు చేస్తున్నారు. మందుబాబుల నుంచి క్వార్టర్‌పై రూ.10 అదనంగా వసూలు చేస్తున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా మామూళ్లు అందుకుని తెలియనట్టు నటిస్తున్నారు.

**మద్యం ప్రియుల నడ్డివిరుస్తున్న వైనం....** బెల్టుషాపులను కట్టడి చేస్తే వ్యాపారం చేయలేమని మొన్నటివరకు సన్నాయినొక్కులు నొక్కిన లైసెన్స్ దారులు ఇప్పుడు ఆ బెల్టుషాపులకు సరఫరా చేసే మద్యం సీసాలపై అదనపు ధర వడ్డించి మద్యం ప్రియుల నడ్డి విరుస్తున్నారు. అంతే కాకుండా ఆ షాపులకు డోర్ డెలివరీ కూడా మొదలుపెట్టేశారు. ఏమీ జరగనట్టు యంత్రాంగం చోద్యం చూస్తోంది. వైసీపీ ప్రభుత్వంలో మద్యం విక్రయాల్లో లోపాలను ఎత్తి చూపిన టీడీపీ శ్రేణులు ఇంత జరుగుతున్నా, ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని తెలిసినా నోరెందుకు మెదపడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. సిండికేట్లో అన్ని వర్గాల నేతలు ఉండడంతో నోరు మెదిపేందుకు ఎవరూ సాహసించలేకపోతున్నారని బోగట్టా. ప్రభుత్వం ఇప్పటికైనా కఠినంగా వ్యవహరించకపోతే అపహాస్యం పాలయ్యే ప్రమాదం లేకపోలేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మద్యం షాపుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలిస్తే మద్యం ఏ విధంగా అధిక మొత్తంలో బయటకు వెలుతుందో తెలుస్తోంది. బెల్టు నిర్వాహకులు అక్రమ మద్యంతో పట్టుబడినప్పుడు మద్యం సీసాలపై ఉన్న బ్యాచ్ నెంబర్ల ఆధారంగా ఆయా షాపుల నిర్వాహకులపై కేసు నమోదు చేయవచ్చు. లైసెన్స్ దారులు ఇప్పటివరకు కొన్ని బెల్టుషాపులకే డోర్ డెలివరీ చేస్తుండగా తాజాగా వేలంపాట జరిగిన గ్రామాలకు కూడా డోర్ డెలివరీని విస్తరించారు. వేలంపాటలకు అధికార యంత్రాంగం నో చెబుతుండడంతో గ్రామాల్లో నాయకులంతా కలిసిపోయి బెల్ట్ వేలం నిర్వహిస్తున్నారు. గ్రామాభివృద్ధి. గ్రామదేవత పండుగలు, గుడి నిర్మాణాలకు ఆ డబ్బులు ఖర్చు చేస్తామని చెబుతున్నారు. ఆపై మద్యం షాపుల యజమానులు, వేలంపాటకారులు పరస్పర అవగాహనకు వస్తున్నారు. షాపుల యజమానులు గ్రామ శివార్లకు గుట్టుగా మద్యాన్ని చేరుస్తున్నారు. ఇందుకోసం సీసాపై రూ.10 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తుండగా, ఆ భారాన్ని వేలం షాపులవారు మందుబాబులపై మోపుతున్నారు. గ్రామాల్లో ఏమి జరుగుతోందో అన్నీ విషయాలు మహిళా పోలీసులకు, పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, వీఏవోలకు తెలియకుండా ఉండదు. వారు కూడా పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పోలీసు కేసులు, పాట ద్వారా గ్రామానికి చెల్లింపులకు ఎవరూ ఆసక్తి చూపని చోట మద్యం షాపుల వ్యాపారులే బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారు. సీసాపై రూ.20 అదనంగా వేసుకొని గ్రామాలకు తరలించి డోర్ డెలివరీ ఇస్తున్నారు. గ్రామానికి ఒప్పందపు సొమ్మును మద్యం షాపు యజమానే చెల్లించుకుంటున్నారు. గ్రామాన్ని బట్టి నెలకు రూ.లక్ష వరకు చెల్లిస్తున్నారు. ఇదంతా ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లో జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది, ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం దీనిపై దృష్టి సారించి సమగ్రమైన మద్యం పాలసీని అమలు పరచాలని ఆశిస్తున్నారు.

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు.. తస్మాత్ జాగ్రత్త

### ఎస్ఐ కె.స్వప్న



**ఓజిలి, మేజర్‌న్యూస్:** సైబర్ నేరగాళ్ల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఓజిలి ఎస్సై కె. స్వప్న తెలియజేశారు. ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు బలికావద్దని, అపరిచిత మెస్సేజ్‌లు పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె అన్నారు. ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సైబర్ నేరాలపై తల్లిదండ్రులకు, బంధువులకు, స్నేహితులకు విద్యార్థులు వివరించాలన్నారు. మన ప్రమేయం లేకుండా వచ్చే ఓటీపీ షేర్ చేయడం, ఆన్లైన్లో ఉద్యోగాల కోసం వెతకడం, ఆన్లైన్ కస్టమర్ కేర్ నంబర్స్ వెతకడం మొబైల్స్ ఫోన్లోకి వచ్చే అనుమానిత లింక్స్ క్లిక్ చేయగానే మన అకౌంట్ లో ఉన్న డబ్బులు ఖాళీ అవుతాయన్నారు. లోన్ యాప్లకు దూరంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు.

**ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి....**

ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేకుంటే వాటిని ఉల్లంఘించిన వారిపై జరిమానా తప్పదని ఆమె తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, కారు డ్రైవింగ్ చేస్తున్న వారు సీటు బెల్టు ధరించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ , మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖ వారికి సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు.

**యువత మంచి మార్గంలో నడవాలి...**

ప్రస్తుత సమాజంలో యువత మత్తు, మాదక ద్రవ్యాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును పాడు చేసు కుంటున్నారని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి జీవితంలో అభివద్ధి చెందాలని ఆయన సూచించారు.

**మహిళలను గౌరవిద్దాం...**

మహిళలను గౌరవించాలని, మహిళలు అన్ని రంగాలలో స్వయం సమృద్ధిని సాధించాలని, చైతన్యంతో ముందుకు కదలాలని, తమ పిల్లల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని, టీవీలలో వస్తున్న సీరియల్స్, సెల్ ఫోన్స్ దృశ్యాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలపై అఘాయిత్యాలు నివారిద్దామని మహిళలను వేధిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. శాంతి భద్రతల విషయంలో పోలీసు వారికి ప్రజలు సహకరించాలన్నారు. ప్రాణం విలువ ఎంతో ముఖ్యమైందని, ఘర్షణలతో క్షణికావేశాలకు లోనైతే, ప్రాణాలు పోవడంతోపాటు, కోర్టుల చుట్టూ తిరగడం, జైలు పాలు అవుతారని చెప్పారు. దీనివల్ల కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయని హెచ్చరించారు. ఒకప్పుడు పల్లెల్లో ఎంతో ప్రశాంత వాతావరణం ఉండేదన్నారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గ్రామాల్లో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఓజిలి ఎస్సై కె.స్వప్న కోరారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం



**కార్వేటినగరం 'మేజర్‌న్యూస్:** మండలంలోని కత్తిరపల్లి పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ దేను జ్యోతి ప్రజ్వల కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో రాణించాలని చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమే అని గొప్ప వ్యక్తులు క్రీడల్లో రాణించి గొప్ప వారీగా సముచిత స్తానం పొందారని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ఉల్లాసంగా గడిపారు. ఆ తరువాత ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిచంద్ర రెడ్డి ,మోహన్ మురళి, శ్రీనివాసులు, సుజల, బాబు, భీమారావు ,చలపతిరావు, రవి, శేఖర్, సత్యవతి, తిరుమలేశ్, శేఖర్, మధు,హరి ప్రకాష్ పాల్గొన్నారు.

## వారం సంతలో అభిషేక పండుగ ప్రారంభం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** బాలగుంట వద్ద వెలిసిన బెతేర్ షారోన్ చర్చిలో పాస్టర్ ఆశీర్వాదం ఆధ్వర్యంలో రాజా కుమార్ స్వామి రాజా వారపు సంత ఆవరణలో 21వ అభిషేక పండుగను సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవ సమావేశంలో మాట్లాడుతూ 21వ అభిషేక పండుగకు పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన విశ్వాసకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంత పరిసర ప్రాంతాల్లో విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. పండుగకు వైఎస్ఆర్ జిల్లా పొద్దుటూరు చెందిన కళ్యాణ్ బాబు, చెన్నైకి చెందిన థామస్ చాకో, బాబు, మోసెస్ బాలన్, అభిషేక పండక్కి వచ్చిన విశ్వాసులందరికి అన్నదానం నిర్వహించారు.

## గ్రామ దేవత ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కొప్పేటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలానికి ఒక "రైతు బజారులు" కావాలి



కార్వేటినగరం మేజర్‌న్యూస్: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో ఉన్న మండలానికి రైతు బజార్ కావాలని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు , ప్రభుత్వ విప్ అసెంబ్లీలో ప్రస్తావించిన డా.వి.యం. థామస్ రైతుల కష్టం వృధా కాకుండా, చుట్టు ప్రక్కల ప్రాంతాలకు వెళ్లకుండా, మధ్యవర్తి పాత్ర లేకుండా.. పండించిన పంట ఆ ప్రాంతంలోనే నేరుగా రైతు బజారులో వ్యాపారం చేసుకునే అవకాశం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రశ్నోత్తవ సమయంలో సమస్యను తీసుకుని వెళ్లారు.

## ఘనంగా క్రామ్రెడ్ అమనగంటి శ్రీరాములు జయంతి



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** క్రామ్రెడ్ అమనగంటి శ్రీరాములు 104 జయంతి వేడుకలు ఏ పీ ఎన్ జి జి ఓ జిల్లా అధ్యక్షులు కె.వి రాఘవులు ఆధ్వర్యంలో మంగళ వారం నగరంలోని స్థానిక ఏ పీ ఎన్ జి జి ఓ హెూం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ ఏపీ ఎన్ జి ఓ సంఘం వ్యవస్థాపకుడు, అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య వ్యవస్థాపకులు, శాసన సభ, శాసనమండలి సభ్యులుగా విధులు నిర్వహించి ఉద్యోగుల హక్కులకు జీవితకాలం అహర్నిశలు పోరాడిన క్రామ్రెడ్. అమనగంటి శ్రీరాములు చిరస్మరణీయడని అన్నారు. ఈ సమావేశం లో ఏపీ ఏ పి ఎన్ జి జి వో జిల్లా కార్యదర్శి వి జి రఘు, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రదీప్, బాలసుబ్రమణ్యం, రమేష్, చిత్తూరు తాలూకా అధ్యక్షులు భానుప్రకాష్, ప్రసాద్, గురునాథం, రవి, మురళి, ఆనంద్ మహిళా విభాగం అధ్యక్షురాలు సుబ్బులక్ష్మి, చంద్రకళ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కార్యనిర్వాహక కార్యదర్శి దశరథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరించడానికి బుట్టల పంపిణీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్** మండలం లోని డి.యం.పురం గ్రామపంచాయతీ నందు తడిచెత్త, పొడిచెత్త సేకరణకు గాను గ్రామపంచాయతీ సర్పంచ్ తులసి కుమారి ఎంపీటీసీ ధనశేఖర్ యాదవ్ వారి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి చెత్తబుట్ట లను పంపిణీ చేసారు.అదేవిధంగా గ్రామపంచాయతీ ప్రజలకు వారి ఇంటి వద్దనే తడి చెత్త మరియు పొడి చెత్తను గ్రామపంచాయతీ నందు చెత్త సేకరణ కొరకు వచ్చినటువంటి గ్రీన్ అంబాసిడర్లకు ఏ విధంగా అందించాలని ప్రజలకు ప్రజా ప్రతినిధుల మరియు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా అవగాహన కల్పించి,పరిసరాలను ఏ విధంగా పరిశుభ్రంగా ఉంచుకొనవలెను వాటికి సంబంధించినటువంటి సూచనలను కూడా ప్రజలకు సమాచారం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గోపి సచివాలయం సిబ్బంది హరిత రాయబారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత పోరు'ను విజయవంతం చేద్దాం

**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** విద్యార్థులు, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండగడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మార్చి 12న చేపట్టనున్న "యువత పోరు" కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మాజీ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు. యువత పోరు అనే కార్యక్రమా 12న నెల్లూరు జిల్లా కేంద్రంలో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మాజీ కాకాణి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పోరు కార్యక్రమాన్ని మనమందరం తరలివెళ్లి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కిలివేటి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్యార్థుల పరిస్థితి అగమ్యగో చరంగా ఉందని ఫీజు రియంబర్స్‌మెంట్ చెల్లించకపోవడం విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని నిరుద్యోగ భృతి విషయంలో కూటమి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ఉద్యోగాల్లేక యువత అల్లాడుతుంద న్నారు. కూటమి ప్రభుత్వం స్వార్ధ ప్రయోజనాల కోసం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని ఎండ గడుతూ ర్యాలీలు భారీ ఎత్తున చేపట్టడం జరుగుతుందన్నారు.యువత పోరును విజయవంతం చేద్దాం" అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి మూడు ప్రధాన హామీలు అమలు చేయని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా యువకులు, నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల చేయని కారణంగా విద్యార్థులు చదువులకు దూరమైపోతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువతను మోసగిస్తున్నారు.వైయస్ఆర్‌సీపీ అధికారంలో ఉండగా, జగన్ మోహన్ రెడ్డి ముందుచూపుతో ఒకేసారి 17 మెడికల్ కాలేజీలు మొదలుపెట్టి, వాటిలో 5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభించారు. మిగతా మెడికల్ కాలేజీలను పూర్తి చేసి అడ్మిషన్లు కల్పించకుండా పీపీపీ విధానంలో ప్రైవేటుపరం చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్య చదవాలన్న పేద విద్యార్థుల ఆశలపై కూటమి ప్రభుత్వం నీళ్లు చల్లుతున్నారని ఇకనైనా కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఎస్‌వి యూనివర్సిటీలో 'యువత పోరు' పోస్టర్లు ఆవిష్కరణ



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన తిరుపతి లో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'నిర్వహిస్తారు. ఎస్ వి యూనివర్సిటీలో, వైసీపీ విద్యార్థి విభాగం నాయకులు, విద్యార్థులు కలిసి పోస్టర్లు ఆవిష్కరించిన వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షుడు మన్నం ప్రేమ్ కుమార్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం నిలుస్తుంది. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు తిరుపతి తిరుచానూరు ఫ్లైఓవర్ వద్ద నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు 'యువత పోరు' ర్యాలీ ప్రారంభం కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తాం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాం రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ తెచ్చారు. ఈ పథకం ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజనీర్లుగా స్థిరపడ్డారు. వైఎస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైఎస్ జగన్ పాలనలో 17 మెడికల్ కళాశాలల శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలోముని, అక్బర్, సాయి ,పవన్, లిఖిత్ ,మనోజ్, అవినాష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

### ఆత్యాచారం కేసులో

## నలుగురు నిందితుల అరెస్ట్

**కార్వేటినగరం మేజర్ న్యూస్:** కార్వేటినగరం మండలం, కత్తిరపల్లి హరిజనవాడ గ్రామంలోని మనోహర్ కుమార్తె ను రేప్ చేసినట్లు ఇచ్చిన పిర్యాదు మేరకు కార్వేటినగరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, దర్యాప్తులో బాగంగా ఈ రోజు సదరు కేసులో ముద్దాయి అయిన గోపిశెట్టిపల్లి పెద్ద హరిజనవాడ కు చెందిన పి. దినేష్ అను అతనికి సహకరించిన అదే గ్రామానికి చెందిన నాగరాజు, టి. దినేష్, పవన్ మరియు జయరాం లను ఈ రోజు నగరి డిఎస్పి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడమైనది. ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ కిట్లు పంపిణీ



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని పల్లం పంచాయతీ జడ్పీ హై స్కూల్‌లో 1998 - 2000 విక్రమ్ బ్యాచ్ తరఫున మరోసారి పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ కిట్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రైటింగ్ మెటీరియల్స్ రైటింగ్ పాడ్, పెన్, పెన్సిల్, షాప్నర్ ,ఎరేజర్, స్కేల్, ఒంటి సామాగ్రి దాదాపు 110 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. పులి శ్రీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి. తల్లిదండ్రులకు. గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు. విద్య తోనే ఎన్నో పదోన్నతులు సాధ్యమని చెప్పుకొచ్చారు. సంపదలోకల్లా గొప్ప సంపద విద్య ఒక్కటే., దొంగతనం చేయలేని గొప్ప సంపద విద్య. ఒక్కటే ,కాబట్టి ప్రతి ఒక్కరు విద్యావంతులవుదాం దేశాన్ని విజయ పదములో ముందుకు నడుపుదాం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీగల ఆనంద. ఉపాధ్యాయులు కెవి బాబు. విజయ్ శేఖర్, రామచంద్రయ్య. పుష్ప వాణి, రామ సుబ్బమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## సారా నిర్మూలనపై నవోదయం 2.0

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** నాటు సారా నిర్మూలనం, నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ గా మార్చుటకు నవోదయం కార్యక్రమాన్ని చిత్తూరు ఎన్ఫోర్స్మెంట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసాచారి ఆదేశాల మేరకు వెదురుకుప్పం మండలం లో మంగళవారం ఎక్సైజ్ అధికారులు చేపట్టారు. చిత్తూరు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మరియు సిబ్బందితో కలిసి వెదురుకుప్పం మండలం వేణుగోపాలపురం అనే బూడిద పల్లి ఎస్సీ కాలనీ క్రాస్ వద్ద బి.గోపాల్ వద్ద ఐదు లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నారు. గోపాల్ ను విచారించగా వెదురుకుప్పం మండలం యనమల మంద ఎస్సీ కాలనీకి చెందిన నవనీతం అను వ్యక్తి నుండి సారాను తీసుకొచ్చినట్లు చెప్పారు నాటు సారా సరఫరా చేసిన నవనీతం పై కేసు నమోదు చేసినట్లు చిత్తూరు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఇకపై గ్రామాలలో నాటు సారా తయారీ మరియు అమ్మకాలు జరిపితే చట్టరీత్యా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. దాడుల్లో ఎస్సై కి సుబ్రహ్మణ్యం, హెడ్ కానిస్టేబుల్స్ ముని సుందరం, సిద్దయ్య, సురేంద్రబాబు, కానిస్టేబుల్స్ రాజీవ్, విజయ్‌లు పాల్గొన్నారు.






## బాల్యం ఉండాల్సింది బడుల్లో, పనుల్లో పొలంలో కాదు

**బంగారుపాళ్యం మేజర్ న్యూస్ :** బంగారుపాళ్యం మండల పరిధిలో జిల్లా సహాయ కార్మిక అధికారి జగదీష్ బాబు ఆధ్వర్యంలో, బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు పరిమిషన్ తో మంగళవారం మండలంలో కొన్నిచోట్ల పర్యటించడం జరిగింది. వయస్సు 18 సంవత్సరాల లోబడి ఉన్న బాలురను , బాలికలను పనులలో పెట్టుకోవడం నేరమని, బాలికలను ఇంటి పనుల్లో పెట్టుకోవడం మరింత నేరమని దీనిని ప్రతి ఒక్కరూ గమనించి ఎట్టి పరిస్థితులలో 18 సంవత్సరాల లోపల వయస్సు ఉన్నవారిని పనుల్లో నియమించుకోవడం జరిగితే ఇది చట్టరీత్యా నేరమని దుకాణదారులకు, ఇంటి యజమానులకు వివరించడం జరిగింది. అలా ఏదైనా తెలిస్తే తమకు సమాచారం అందించాలని చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కేస్ వర్కర్ రాజేంద్రన్ తెలిపారు. సమాచారం తెలుపుటకు 8978232896 ఈ నెంబరును సంప్రదించాలని రాజేంద్రన్ కోరారు. కార్యక్రమంలో ఎన్జీవోస్ ప్రియ,కల్పన పోలీస్ స్టేషన్ హెచ్ జి రామ్మూర్తి పాల్గొన్నారు.

## పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ఎద్దిరెడ్డి



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం చౌడేపల్లి మండలంలో పర్యటించారు పెద్దకొండా మరి పంచాయతీ నాగిరెడ్డిపల్లిలో గంగరాయి ప్రాణ ప్రతిక్షలో పాల్గొన్న ఆయన పందిల్లపల్లి పంచాయితీ నడుమూరులో మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఇంట్లో జరిగిన వివాహాది కార్యక్రమానికి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేశారు ఆయనకు రెండు గ్రామాల్లోనూ ఘన స్వాగతం లభించింది ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ కళ్యాణ్ భరత్ నాగభూషణ్ రెడ్డి హుస్సేన్ రవిచంద్రారెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి



**రొంపిచెర్ల- మేజర్ న్యూస్:** రొంపిచెర్లలో 108 అందుబాటులో లేక గుండె పోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన రొంపిచెర్లలో సోమవారం రాత్రి జరిగింది. వివరాలు ఎలా ఉన్నాయి.. రొంపిచెర్ల గ్రామపంచాయతీ, శ్రీరాములు గుడి వీధికి చెందిన బావాజాన్ సోమవారం రాత్రి 8:30 గంటలకు ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తుండగా గుండెపోటుకు గురయ్యాడు. దీంతో 108కు సమాచారం అందించారు. అయితే రొంపిచెర్ల పీహెచ్ సీ లో ఉన్న 108 వాహనం తిరుపతికి వెళ్లడంతో యర్రావారిపాలెం నుంచి 108 వాహనం వచ్చేందుకు ఆలస్యమైంది. దీంతో బావాజాన్ కు ఆక్సిజన్ అందుకు పోవడంతో ప్రాణాలు వదలాల్సి వచ్చింది. 108 లో పీలేరుకు తరలించే లోపే మార్గం మధ్యలోనే మృతి చెందారు. దీంతో చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు శవంతో ఇంటికి వెనుతిరిగారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇంటి పెద్ద గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. బాధిత కుటుంబ సభ్యులు బోరున వినిపిస్తున్నారు. ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటల ఆసుపత్రి అయినా అక్కడ రాత్రిపూట డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. ఏఎన్ఎం మాత్రమే అందుబాటులో ఉంటారు. రాత్రిపూట అత్యవసర పరిస్థితిలో పాము కాటుకు గురైన, గుండెపోటుకు గురైన సకాలంలో చికిత్స అందక ప్రాణాలు పోతున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రిపూట పని చేసేందుకు ఒక డాక్టర్ నియమించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో గుండెపోటు గురైన వారికి అత్యవసర చికిత్సలు అందించే విధంగా ఎల్లప్పుడూ ఆక్సిజన్ తో కూడిన వాహనం అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





## తిరుపతి లో ఉన్న స్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచండి

### - కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** నగరంలోని స్మశాన వాటికలను పరిశుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ 33 వార్డు లోని హరిశ్చంద్ర స్మశాన వాటిక, దొబిఘాట్, సుందరయ్య నగర్, స్కావెంజర్స్ కాలని తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అధికారులతో కలసి కమిషనర్ పారిశుధ్య పనులను పరిశీలించారు. శ్మశానం చుట్టూ పక్కల ప్రాంతాల్లో చెత్త చెదారం ఉండడం పట్ల కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. స్మశానంలో నెలకొని ఉన్న సమస్యలను ప్రజలు కమిషనర్ దృష్టి తెచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్మశాన వాటికలను, దొబిఘాట్ ను శుభ్రంగా ఉంచాలని అన్నారు. స్మశాన వాటికలో కర్మక్రియలకు వచ్చే వారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. సుందరయ్య నగర్, రైల్వే కాలని, స్కావెంజర్స్ కాలనిలో ప్రజలకు కావాల్సిన అన్ని మౌళిక సదుపాయాలు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మురుగునీటి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా ఈ.ఈ. రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు. రమణ, రాజు, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి మూర్తి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి అన్నారు.

### యువత పోరు కార్యక్రమానికి వేలాది సంఖ్యలో

## చిత్తూరు కలెక్టర్ కార్యాలయానికి తరలిరండి

### పూతలపట్టు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్

**బంగారుపాళ్యం మేజర్న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం నుండి వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి జిల్లాల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మార్చి 12వ తేదీ బుధవారం ఉదయం 10:30 గంటలకు అన్ని నియోజక వర్గాల నుండి "యువత పోరు"చిత్తూరు జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం నుండి కూడా భారీ సంఖ్యలో యువత వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని కూటమి ప్రభుత్వాన్ని నిలదీసే దిశగా పోరాటాలు చేయాలని, కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలు గడిచిన ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడంపై ముఖ్యంగా యువతకు పూతలపట్టు నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. యువతను అన్ని విధాల మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి కార్యకర్త, హాజరుకావాలని పూతలపట్టు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ ప్రతి ఒక్కరికి పేరుపేరునా తెలియజేస్తున్నట్లు మంగళవారం పత్రిక ముఖంగా వెల్లడించారు.





## ఇఫ్తార్ విందులో పాల్గొన్న తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి భవాని నగర్ లో గల హజరత్ సయ్యద్ షా హుస్సేన్ షావలి దర్గా లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగినది . ఆ అల్లా దీవెనలతో తిరుపతిలో ముస్లింలు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు జి నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ , ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో 36వ డివిజన్ చిత్తూరు రవిశంకర్ యాదవ్, ఆవుల శంకర్ యాదవ్, జనసేన నాయకులు ఆముదాల వెంకటేష్ , మధు యాదవ్, ముని రాయల్ ,ప్రేమ్ మరియు వార్డు నాయకులు గౌస్ బాషా అబ్దుల్లా యాసీన్ సల్మాన్ అన్వర్ భాష మస్తాన్ తెలుగుదేశం నాయకులు శ్రీనివాస యాదవ్ , కృష్ణ యాదవ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగురు జూదరుల పై కేసు నమోదు సొమ్ము స్వాధీనం



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** పేకాట ఆడుతున్న ఆరుగురుపై కేసు నమోదు చేసి వారి నుంచి సొమ్మును స్వాధీన పరచుకున్నట్లు ఎస్సై నాగేశ్వరరావు తెలిపారు ఆయన కథనం మేరకు... శక్తి క్షేత్రం బోయకొండకు సమీపంలో గల నిమ్మనపల్లి వైపు వెళ్లే మార్గంలో చెక్పోస్ట్ వద్ద జోదం ఆడుతున్నట్లు సమాచారం వచ్చింది స్థానిక పోలీసు సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించగా బండ్ల పైకి చెందిన వెంకటేష్ లోకేష్ శ్రీనివాసులు గాండ్ల శ్రీనివాసులు గణేష్ చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ ఆర్ఆర్ కాలనీకి చెందిన వై గణేశులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 52 పేక ముక్కలు రూ 5560 లు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు కాగా వారిలో వెంకటేష్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.



## యువతపోరు విజయవంతం చేద్దాం

**పెళ్లకూరు మేజర్ న్యూస్:** నేడు ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో నిర్వహించే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత పోరు ను జయప్రదం చేయాలని వైకాపా రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్య నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ మండలంలోని చెంబేడు గ్రామంలో ఉన్న వై.యస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద పార్టీ ఆవిర్భావ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం నాయుడుపేట మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య నివాసం వద్దకు బయలుదేరాల న్నారు. కార్యక్రమంలో పెళ్లకూరు మండలం లోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, నిరుద్యోగులు,యువకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా పాల్గొనాలన్నారు.

## లారీ డ్రైవర్ కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంటవూర్ కాలనీకి చెందిన లారీ డ్రైవర్ షౌకత్ పనిచేస్తూ మృతిచెందిన వారి కుటుంబానికి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీలు, సుధాకర్, ఆర్టీసీ బుజ్జి, వారి సహకారంతో నాలుగు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను ఆ కుటుంబానికి అందించడం జరిగింది. అదేవిధంగా ఆ కుటుంబానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. మానవతా దృక్పథంతో ఇలాంటి సేవ కార్యక్రమాలు లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జీలు చేపడుతూ ఉంటారు. సేవ చేయడం ఆయన వృత్తి ధర్మంగా భావిస్తారు.

## నందీశ్వరునికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలం డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండమల్లేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నందీశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ప్రదోష కాల పూజ సందర్భంగా ఏకకాలంలో కొండమల్లేశ్వర స్వామికి, నందీశ్వరునికి ప్రత్యేక పూజలు, విశేష అభిషేకములు, అలంకరణ, హారతి కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు స్వామివార్ల సుదర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## జాతీయరహదారి ఫుట్ పాత్‌పైవాణిజ్యసముదాయం నిర్మాణం..!

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బోడంబాయి సమీపంలో జాతీయ రహదారి ఫుట్ పాత్ పైఆక్రమణ చేసి ఎలాంటి అనుమతులు లేకుండా ఫుట్ పాత్ పై వాణిజ్యసముదాయం నిర్మాణంచేస్తున్న పట్టించుకోని రహదారిఅధికారులు. జాతీయ రహదారి విస్తరణలో భూమిని తీకున్నందుకు పరిహారం చెల్లించిన కొంత భూమి రహదారికి ఆనుకుని ఉందంటూతన భూమిని చూపి రహదారి సర్వీసు రోడ్డు పక్కన ఉన్న ఫుట్‌పాత్‌పై నిర్మాణాలుచేపట్టారు. గ్రామస్తులురహదారి అధికారులకు తెలియజేసిన పట్టించుకోని రహదారి అధికారులు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతంలో ఇలా ఫుట్ పాత్‌ఆక్రమణజరుగుతున్న పట్టించుకోని వైనం. అధికార బలంతోనే ఆక్రమణలకు పాల్పడినట్లు ఆరోపిస్తున్న స్థానికులు. ఇకనైనా జిల్లా రెవెన్యూ, రహదారి అధికారులు చర్యలుతీసుకోవాలంటున్న స్థానికులు. రహదారి భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని, ప్రమాదాలను నివారించాలని వేడుకుంటున్న గ్రామస్తులు. ఒక్కఆక్రమణ జరిగితే ఇక పూతలపట్టు,నాయుడుపేట జాతీయ రహదారి మొత్తంఆక్రమణలుజరిగేఅవకాశం ఉందంటున్నగ్రామస్తులు.

## ప్రభుత్వ భూములు సూచిక బోర్డు ఏర్పాటు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వేలంపాడు రెవిన్యూ గ్రామం సూరావారిపల్లి సర్వే నంబర్ :256. 257 ప్రభుత్వ భూమి నది పోరంబోకు భూమిని ఆక్రమించడం జరిగింది. భూకబ్జాదారులు నుండి రెవిన్యూ అధికారులు ప్రభుత్వ భూమి స్వాదినం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వో విజయ్ కుమార్. వీఆర్వో సుబ్బరాజు. సూరవారిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లారి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి పరీక్ష రాస్తున్న ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రిని అందజేశారు పరీక్ష ఫ్యాడ్లు పెన్సిళ్లు,పెన్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లారి ఫౌండేషన్ అధినేత అమరావతి సునీత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్‌బాబు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయం విద్యార్థినికి జాతీయ స్థాయి గుర్తింపు



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ఢిల్లీ సమీపంలోని నోయిడాలో నిర్వహించిన అఖిల భారత విశ్వవిద్యాలయాల సాంస్కృతిక సమ్మేళనంలో స్థానిక నాయుడు బిల్డింగ్స్ లోని విజయం సైన్స్ అండ్ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుమారి సంధ్యకు జాతీయస్థాయి ద్వితీయ బహుమతి లభించిందని విద్యాసంస్థల అధినేత డా.ఎం.తేజోమూర్తి తెలిపారు. నొయిడాలోని అమిటి విశ్వవిద్యాలంలో నిర్వహించిన ఈ పోటీలలో మెహందీ విభాగంలో సంధ్య ద్వితీయ స్థానం సాధించిందని గత నెలలో నిర్వ హించిన కళాశాల స్థాయి యూనివర్సిటీ స్థాయి పోటీలలో గెలుపొంది జాతీయ స్థాయికి అర్హత సాధించి, బహుమతి పొందిందన్నారు. విద్య సంస్థల అకడమిక్ డైరెక్టర్ డా. శైలజ మూర్తి మాట్లాడుతూ తమ విద్యార్థులకు ప్రారంభం నుండే విద్యతో పాటు క్రీడలు కళలలో ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. సంధ్య జాతీయ స్థాయి బహుమతి సాధించడం తమకు తమ విద్యాసంస్థలకు గర్వకారణమన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న నలుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులను పంపిణీ చేశారు. కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మంగళవారం మద్యాహ్నం స్థానిక కల్లెక్టర్ చాంబర్‌లో ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కలెక్టర్ చెక్కులను పంపిణీ చేశారు. చిన్నగొట్టిగళ్ళు మండలం, టి. కుమ్మరపల్లి గ్రామానికి చెందిన ఎ.చిన్న రెడ్డెప్ప, (34), కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్నారని, రేణిగుంట ఎయిర్పోర్ట్ నందు ముఖ్యమంత్రిని కలువగా సిఎం స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1లక్ష చెక్కును ,తిరుపతి పట్టానికి చెందిన ఎం. చంద్రశేఖర్ (45) సంవత్సరాలు, కొన్ని సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో చికిత్స పొందుతున్నారని, ఆ సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద దరఖాస్తు చేసుకున్నానని, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.60 లక్షల రూపాయల చెక్కును రామచంద్రాపురం మండలం నెన్నూరు గ్రామానికి చెందిన ఎం. స్వర్ణలత గతకొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో వారికి ఆర్థికంగా భరోసా కల్పిస్తూ రెండు లక్షల రూపాయల చెక్కును సీఎంఆర్ఎఫ్ కింద , కార్వేటి నగరానికి చెందిన వ్యక్తి పాపమ్మ తన కొడుకు ప్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్‌కు గురై చనిపోయాడని, కుటుంబం పోషణ భారంగా ఉందని, ముఖ్యమంత్రిని ఆర్థిక సహాయం కోరిన నేపథ్యంలో వారికి మూడు లక్షల రూపాయల చెక్కును సీఎంఆర్ఎఫ్ కింద జిల్లా కలెక్టర్ అందజేశారు.



## ఉచిత మెడికల్ క్యాంప్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణానికి చెందిన సాయిరాం మల్టీ స్పెషాలిటీ వైద్యులు యుగంధర్, తరంగిణిల ఆధ్వర్యంలో మొరం వద్ద ఉన్నటువంటి దొడ్ల డైరీ నందు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి ఉద్యోగులు మరియు సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి మెడిసిన్ అందజేశారు. డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ, జీవితంలో డబ్బు సంపాదించడమే కాదు సమాజ సేవకు కూడా స్థానం కల్పించాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కాగా వీరి కృషికి పలువురు ప్రజలు హ్యాట్సాఫ్ తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైభవంగా అంకమ్మ, పుల్లమ్మల మండల పూజ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని బ్రాహ్మణ కాలువ సమీపంలో వెలసియున్న అంకమ్మ, పుల్లమ్మలకు మంగళవారం అంగరంగ వైభవంగా గ్రామస్తులు మండలం పూజ నిర్వహించారు. ఇటీవల అమ్మవార్ల ఆలయాన్ని గెడిపూడి కుటుంబ సభ్యులు పునః నిర్మించారు. అమ్మవార్లకు రావిళ్ళ ప్రజ్ఞ ప్రతిమలు మరక తోరణాలు విరాళంగా అందజేశారు. ఈ నేపథ్యంలోనే అంకమ్మ, పుల్లమ్మకు వేదమంత్రోత్సవ నడుమ వేద పండితులు కళ్యాణ తంతు పూర్తి చేశారు. కల్యాణోత్సవానికి విచ్చేసిన మహిళలకు గేదపూడి జగదీష్ చౌదరి చంద్రశేఖరులు పసుపు కుంకుమలు అందజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.



## యువత భవితను దెబ్బతీసింది జగనే.. ఇప్పుడు యువపోరుతో దొంగాట ఆడుతున్నారు

**ప్రస్తుతం ఉద్యోగాల కల్పవృక్షం చంద్రబాబు నాయుడే**

**యువత భవిత నారా లోకేష్‌తోనే సాధ్యం**

**తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి**

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని యువతను మోసగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి యువత పోరు కార్యక్రమాన్ని నిర్వహించే అర్హత లేదని కుప్పం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు వెంకటేష్ పేర్కొన్నారు. వైసిపి నిర్వహించబోతున్న యువత పోరు కార్యక్రమాన్ని ఖండిస్తూ తెలుగు యువత కుప్పం పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు పాత్రికేయ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం కోసం రాష్ట్రంలోని యువతను మోసగించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రస్తుతం యువత పోరుకు పిలుపునివ్వడం హాస్యాస్పదమన్నారు. 2019 24 మధ్యకాలంలో టాబు అధికారం చేపట్టడం కోసం రాష్ట్రవ్యాప్తంగా యువత సంక్షేమానికి కృషి చేస్తామని పలు రకాల హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే తాము అధికారంలో కొనసాగిన ఏనాడు యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కనీసం ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. అలాంటివారు నేడు యువత పోరుకు పిలుపునివ్వడం మరొకమారు యువతను మోసగించడానికేనని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువత అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని, నిరుద్యోగ నిర్మూలనకు, ఉన్నత విద్య అభ్యసిస్తున్న వారి సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తూ, అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. అలాంటి కూటమి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్న వైసిపి మోసాలను యువత నమ్మడానికి సిద్ధంగా లేదని, రాష్ట్రవ్యాప్తంగా యువత వైసిపిని పూర్తిగా విస్మరించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపి అధ్యక్షులు రాజేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

